విడి పత్రిక ౧ అణా

# గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103235 జనవరి 20 వ తేది 1936 సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౦ | త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. | సంచిక ౭౦

శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ పౌష్య బ॥ ౧౧ సోమవారము. ౧౩౪౫ ఇస్ఫందియారు ౧౭ తే॥ ఫ.

## తెలంగాణా రైతుల అధోగతి

—యుగపతి సింహగారు

మన రాష్ట్రములో ముల్కీ-యుద్యమమొకటి యుద్రేకము మరల కలిగించినది. ఈ ముల్కీ-యుద్యమమును గోలకొండ పత్రిక మొదటి కాలములోనే ప్రారంభించి యుండెను. ఉత్తరాది వారున్నప్పుడు ముల్కీలు కొంత కాలములో కొందరు ముల్కీలు ఉద్యోగములలో నియమింపబడ్డ పత్రికలలో వ్రాయబడెను. కాని వారి తలలతోపాటు ఉద్యమముకూడ తలలే వ్రాలిపోయెను. నాటినుండి నేటివరకు కూడ నాన్‌ముల్కీలకే మన రాష్ట్రములో పెత్తనము దొరకుచున్నది. ఉద్యోగుల లెక్కలు ఎన్నియో పట్టికలు ఉదాహరించుచు మొదట చూపవచ్చును. ముల్కీలెవ్వరు మరణింపక కలుగునో యూహింపలేము.

ఇప్పటిప్పుడు ముల్కీ-పదములకై కొందరు కట్టుబాట్లు చేసినను ఇంకను వారెవరును భోగించలేరు. ఆలోచించిన యజమానులను దగ్గరలేరని నా యూహ. ఇక్కడ సర్కారీ యుద్యోగములందే కాక యితర వృత్తులలో సహితము నాన్ ముల్కీలు ప్రాధాన్యము వహించియున్నారు. గుజరాతీలు, సింధీలు, బనియాలు, పఠానులు, మార్వాడీలు, ఎందరెందరో కలరు. రుణము వ్యవసాయము మొదలగు ముల్కీలచేతులలో నున్నదికూడా యూహగాను మెండుగా, అదియు నాన్ముల్కీల చేతులలో పడిపోవుచున్నది. ఇది చాలామందికి తెలియకపోవచ్చును. కాని యథార్థము. నల్లగొండ జిల్లాలోని భూములుకూడ యీ దండయాత్రకు లోనగుచున్నవి శీఘ్రముగా జరుగుచున్నది. ముఖ్యముగా వరంగల్ జిల్లాలో కృష్ణా గోదావరి జిల్లా రైతులు ఆంధ్రులు ఎక్కువగా వలసవచ్చి నివసించి యున్నారు. ఇంకను వచ్చుచున్నారు.

ఇటీవల "హిందూస్థాన గ్రామముల ఆర్థిక నిర్మాణము" (Economic Organisation of Indian Villages) అను గ్రంథము రెండవ సంపుటమును డాక్టరు ఎన్. జి. రంగాగారు ప్రకటించినారు. (కాలేజీ లైబ్రరీలో మద్రాసు ...) ఈ గ్రంథమునందు ఒక భాగము వ్రాయుటకై మన ప్రభుత్వమువారి, ముఖ్యముగా వ్యవసాయశాఖవారి దృష్టిలో పడవలసిన, వారు దానిని తెప్పించి చూచుటయును. మొట్టమొదటనే యీవిచారముతో ఎప్పుడైన భూసాగుదారులు ఈ గ్రంథమును [వాల్యూము ౨ రెండవది] తెప్పించుకొని దానియందలి విషయములలో పరిశీలనము పొందుటకును సూచించుచున్నాను.

ఈ రంగాగారి గ్రంథమందలి విషయము మనకు నమ్మదగినది. మన లోపములు తెలిసికొని సరిదిద్దుకొనుటకును, ప్రభుత్వమువారును దానికి తగిన ఏర్పాటులు చేయుటకును అవకాశమున్నది. మన రాష్ట్రములో వలసవచ్చిన విషయము చాలకాలమునుండి యున్నదికూడ తెలియదగినదియే. రంగాగారు చాల గొప్ప ఆర్థిక శాస్త్రజ్ఞులు, వర్తక-కుల ఆంధ్రవ్యవసాయకులకు మహోపకారము చేసినవారు. వారు చెప్పిన వాటిలో తమ గ్రామములలో మనకు సంబంధించిన ముఖ్య విషయముల నుదహరించుచున్నాను.

"ఆంధ్రులు నిజాంరాష్ట్రములోనికి వలసవచ్చిన ఉద్యమములను గొప్ప భాగము." పుట [౧]

"కామందిదారులు, ఇతర ముల్కీ-భూముల ప్రాంతములవారు సాహసికులు కొత్త పల్లెలలోను, నిజాంరాష్ట్రములోను అనేక ప్రాంతముల నాక్రమించుకొనినారు, పుట [౨]

"ఈ నూతనముయొక్క ప్రాముఖ్యతను మద్రాసు శాసనసభయందు ఆసెంబ్లీ కూడ గుర్తించెను. అంతేకాక ౨౦ లక్షల ఆంధ్ర మహారాష్ట్ర వలసవారు [Immigrants] నిజాం రాష్ట్రములో ఎన్నో కాలమునుండి కష్టపడుచున్నారు." [పుట ४.]

"నిజాం ప్రభుత్వమువారు ౧౯౨౨-౨౩లో ప్రకటించిన ప్రకారము వలసవారికిచ్చినభూమి ౧౫,౨౦,౯౯౯ ఎకరములు.

"వరంగల్ జిల్లాలోమాత్రమే ౧,౯౧,౫౯౩ ఎకరముల భూమి వలసవారికివ్వబడెను."

"ఆదిలాబాదు జిల్లాలోనే విశేషముగా నివాసము చేసికొనుచున్నారు కాని అన్ని జిల్లాలకన్న ఏ జిల్లావిషయము ఆంధ్రులుబాగుగా తెలిసికొనవలెను" (పుట ౯)

"పాల్వంచ, కొండయ్యగూడెము, కొత్తపల్లి—ఈమూడు గ్రామాలలో ప్రాత భూస్వాములు పూడిపోయిన చాలకాలపు ........ ౧౦ వేల ఖర్చుపెట్టి, తరతరములనుండి బీడైపడియున్న చాల భూమిని సాగుచేయుచున్నారు." (పుట ౧౦)

"ముప్పదేండ్ల క్రిందట ౨౦౦ ఏండ్లనాటిది. అది ఇప్పుడు పెరిగిన ౧౦ వేల ఎకరాలపైన విస్తీర్ణము కలిగినది."

"ఈ గ్రామములన్నియు ఆరోగ్యవంతములైనవి. ఖుష్కీ భూమి ఎకరా ౧౦ రూపాయల విలువకు దొరకును, తరీ భూములు ఎకరా ౨౫ నుండి ౫౦ రూ. వరకు దొరకును. కొంత ఖుష్కీ భూమి అడిగే అవసరము లేకే ఉచితముగా దొరకెను." (పు. ౧౦)

"స్థానిక రైతులకు నవీన వ్యవసాయ పద్ధతులు తెలియవు. ఎట్లన గుంటూరు రైతు ఎకరాకు ౮ పెద్ద కంపితులకు ఇక్కడి రైతు ౧౨ పెద్ద అరకును, ఈ రైతులకు భూమి సమము చేయుట (Square) తెలియదు.

ఇట్టి దీనదశలోనుండినను వారి భూములు గుంటూరు కృష్ణాజిల్లా భూములంతపండును. దీనికి కారణము ఎందుచేతనగా ఎరువు బాగుగా దొరకుట. వీటిసన్ని బాగుగా పండుట కారణమై యుండును." (పు.౧౦)

"గుంటూరునకు మళ్లిన కొద్ది వరంగల్‌లో గుంటూరువారు పేటకట్టుట శ్లాఘనీయము." (పు. ౧౨)

"వరంగల్ సమీప గ్రామములోనికి ఒక రెడ్డి ౫ ఏండ్ల క్రిందటనే వచ్చియుండెను. మొదట అతనికి ౧౦౦ ఎకరాల మంజూరీ దొరకెను. క్రమేణ స్థానికాధికారుల కనుగీటు సహాయముతో ప్రక్కన ఉన్న భూమిని ఇంకను భూమిని ఆక్రమించుకొనెను. ఇప్పుడతనికి ౧౦౦౦ ఎకరాల భూమికలదు. అతడిప్పుడు పక్కా లోకల్‌వాడైనాడు. ఇంకా అనేక రైతులు ఈ భాగానికి రావలెనని అతనికి ఆత్రముగా నున్నది." (పు. ౧౩)

"నిజాంరాష్ట్రములో విద్యాలయముల సంఖ్య తక్కువయును విచారకరమగు స్థితియందుండుటచేత చాలమంది వలసపోవుటలో వెనుకకి యుచున్నారు." (పుట ౧౩)

"కొన్ని వారములక్రిందటనే ఒంగోలు తాలూకారైతు ఒకడు మధ్యనున్న ౩౪౦ ఎకరాల భూమిని ౨౪౦౦ రూపాయలకు కొనినాడు. అనగా ఎకరాకి ౭ రూపాయలిచ్చినాడు. విస్తారమైన చాలాభూమి పడియున్నది. కొంత ఖర్చుపెట్టి స్థానికాధికారులకు బాగా లంచము లిచ్చినట్లైన దొరకగలదు."

(పుట ౧౩)

"వలసవచ్చినవారు స్వతంత్రప్రియులు, స్థానికులకు భయపడరు. న్యాయమునకు కొంతఖర్చుపెట్టినను దొరకదు." (పు. ౧౫)

"కోటయ్య (అనునతడు) బాచారంలో ౧౮ ఎకరాలుకాని ౫ ఏండ్లలో ౩౫౦౦ల రూ. నికరలాభము పొందెను." (పు ౧౫)

"స్థానికులకు(నిజాంవారికి) పత్తి పండించుట అననేమో తెలియదు. నూనెగింజలనేమో తెలియదు. వరి నాటుపెట్టుటకూడ తెలియదు. భూమికి ఎరువెట్లు వేయవలెనో తెలియదు." (పు. ౧౭)

"స్థానికులకు లోకజ్ఞానమున్నట్టు తెలియదు. అందుచేత వారి కొత్తకాపులు పైవనే ఆడి కొనినప్పుడుచేత గాలిపెట్టినప్పుడు చెలపట్టును." (పు. ౨౩)

"ఈ ప్రాంతమువారికి పశుల కొట్టములవలని లాభము తెలియనందున వారు తమ పశువుల కొట్టములందనలే ఉంచుదురు." (పు ౨౩)

"(నిజాం) రైతులకు గడ్డివాములు వేయుట తెలియదు."

"కొత్త పంటలను వేయుటలో వారికభిలాష లేదు." (పు. ౨౪)

"(పాల్వంచలోని) నెల్లిపాక కృష్ణా గుంటూరులలో ప్రసిద్ధి అయిపోయినది"

(పు. ౩౨)

"ఇప్పుడు ప్రభుత్వముగారి ప్రకటనలతో నిజాం ప్రభుత్వానికి తమరాష్ట్రములోని పరిపాలనలోనే అధికారములేదు. బ్రిటిషు ఇండియానుండి (రాష్ట్రములోనికి) వలసపోవు వారికి ఇండియాప్రభుత్వమువారు నిగరాని చేసి సహాయముచేయవలెను. అందుచేత ఇండియాప్రభుత్వము తరఫువనొక అధికారి [Immigrant officer] హైద్రాబాదులో ఏర్పాటుకావలెను. అతనువలసవచ్చిన వారికి పరాయిస్థానాలలో జరుగువాటిని విచారించుకొనుచుండవలెను. అతనికిమద్రాసులోకూడ ముఖ్యస్థలములలో నేర్పాటుకావలెను." [పుట ४౧]

"నిజాంప్రభుత్వము అప్పుడే మళ్ళీయూ లెక్కపెట్టి వచ్చిన వలసవారికి ఉచితముగానో లేక నుడ్డిగవ్వలకో (Very low Prices) భూములనియ్యవలెను. తక్కువయిచ్చినచో వారికినష్టములేదు. ఇస్తులపైకొన్నేండ్లుగడచిన తర్వాత చెల్లించుమనవలెను. వలసవారికి ఇండ్లు, పశులకొట్టాలు ప్రభుత్వముఖర్చుతోనే కట్టించి యియ్యవలెను. మొదటి ఐదేండ్లవరకు విత్తనము ఉచితముగా సప్లైచేయవలెను. మొదటి కొన్నేండ్లవరకు భూమి పన్నువసూలు చేయరాదు. వైద్యశాలలు ఉచితముగా నియ్యవలెను. రాష్ట్రమువదలి పోవునప్పుడు [Quit the State for Good] కూడ రైతుభూములు తీసుకొనరాదు." [పు. ४४]

ఇప్పటికే అనేకవిషయములు పైగ్రంథము నుండి యుదహరించినాను. మనవిచారణకు పైభాగములు చాలును. ఈభాగములనుండి యీక్రింది విషయములు నిరూపడుచున్నవి.

[౧] ఇప్పటికే ౨౦ లక్షల నైజాము ముల్కీలు మన రాష్ట్రములోనికి వచ్చినారు.

[౨] ఇచ్చటిభూములకు విలువలేదు. ఎకరా ఖుష్కీ ౧౦ రూపాయలలోనా తరీ ౫౦ రూపాయలలోనా ఖరీదుకు దొరకును.

[౩] లక్షలకొలది ఎకరముల భూమి ఇంకను నిస్సారమై లభింపగలిగినదై యున్నది.

(४) నిజాంరాష్ట్రపు రైతు వ్యవసాయము తెలియనివాడు. వానికి నవీనపద్ధతులేమియు తెలియవు. రుణనష్ట్రము, జడిగనుకూడ ఉపయోగించడు. పశువులను పెంచుటయు నెరుగడు. లోకజ్ఞానమున్నదు, క్రొత్తపంటలను వేయడు. ఎరువుయుపయోగము నెరుగడు.

౨వ పేజీ చూడుడు

(౫) స్థానికాధికారులు లంచగొండ్లు.
(౬) విద్యాసౌకర్యములు లేవు.
(౭) న్యాయస్థానములలో న్యాయము లభించదు.
(౮) వలసవచ్చుటకు ప్రతిబంధకములు చాలకలవు. (అందుకొరకే పేదర్యకొరకు వరములుకోరబడినవి!)

ఇవి తెలంగాణా గ్రామములలో ప్రధానములైన అవరోధములు. ఈయంశములను గమనించి ప్రజలును, ప్రభుత్వమువారును చేయవలసిన కృషి చాలకలదు.

మొట్టమొదట విచారింపవలసిన విషయమే మన వలస మనరాష్ట్రములోనికి అవసరమా? మనరాష్ట్రములో జనసంఖ్య విస్తీర్ణమునుబట్టి ప్రతిచదరపుమైలులోని మద్రాసు రాజధానిలోని జిల్లాలకన్న తక్కువే మన రాష్ట్రములో ప్రతి చదరపుమైలులో సుమారు ౧౬౦ మంది నివసించుచున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలవంటి జిల్లాలలో అంతమందినివసించలేకన్న హెచ్చుగానే నివసించుచున్నారు. అదివారు మగవృత్తము. అంతమాత్రముచేత మనవద్ద జన సాంద్రత్వము [Density] తక్కువయగుటచే వారికిచ్చుటకవచ్చుటకు సౌకర్యకలవని ప్రకటించుకొనుట అత్యాశ్చర్యకరమే! రాను రాను యీవలసయుక్తేవృత్తియైన పద్ధతులు తలక్రిందగును. మనవద్దజనసంఖ్య యెక్కువైన కృష్ణామున్ను జిల్లాలలో తక్కువగును. అప్పుడుమనవారక్కువవారు రెను!

తెలంగాణమునుమేమన ఉత్తరసర్కారులలో సాగారదముగా తరిభూమి ఎకరా ౧౦౦౦రూ. నుండి ౨౦౦౦ రూ. విలువ చేయుచున్నదయుండి గా. మనరాష్ట్రములో ౭౫ రూ. నుండి ౧౦౦ రూ. వరకే విలువ చేయునది అవరూ సర్కారు రైతు కందెకరములు అమ్ముకొని యెక్కువకి వచ్చిన కబీపను ౫౦ ఎకరాల తరీభూమికొనను. లేక కబీపను ౩౦౦ ఎకరాల ఖుష్కీభూమి కొరకును ఇంచెకరాల తరీభూమి లేనివారు కూడ ఇక్కడికివచ్చి (తెలంగాణా ఆట్రపాయ కీట్లా) అధికారులకు లంచములిచ్చి, వారికమ్ముటు (Connivance) లకు లోబడిన మంచి భూములు సంపాదించుకొనవచ్చును! సంగీతాని కి చింకిరాయులుగారువా! అని తెలుగులో మనమనరాష్ట్రములో పంగితానికూడా చింకిరాయులు రాలుచుటచే కృష్ణగంధ పరిమళమువలన ప్లేగులు. అంతేకాదు మన గ్రామములయందు మా మిడికాయలు రాలుచున్నవి. అయితే అవి మిడికాయలను ఏరుకొనువారు సైన్యశక్తితోనే!

మన రైతుల తెలివితక్కువలను పరిశీలించిన తెలంగాణా కర్షకుల చాలవరకు నిజమే! ఒక ఓరంగల్లుజిల్లాయేమునియేల చెప్పవలెను. నల్లగొండ, కరీంనగరము, మెదకు, జిల్లాలలోను, మహబూబునగరు, ఇబ్రాహీమ్పట్నంలోని అనేక ప్రాంతములలోను నూ హీనవస్థయున్నవి. నవాబులవారుముగా రైతులు విస్తనముల తెలితో చల్లిన పై పాపమునుచేసి, పొలముకేవరకొరకు వచ్చిపెట్టి నిట్టూర్చ వెంబడిపోవుదురు. తర్వాత ౧౨-౧౫ ఆరాయ పైరాసినవి. సర్కారువారిలో విశిష్ట ప్రాముఖ్యతలేదు. నారుమలలేవు. పరువుల గొర్రెమందలే ఇవన్ని టికి రొక్కమే పెంటి పద్ధతి. ఈపద్ధతులవల్ల నిస్సారమయ్యెను

# తెలంగాణా రైతుల అధోగతి

మొదటి పేజి తరువాయి

యు పశుల పట్వారులయొక్కయు అనుగ్రహమే ముఖ్యాంశము. అంతేకాదు. ఈజిల్లాలలో అనేక గొర్రెలగలవు అచ్చట బందోబస్తుకానివి చాలకలవు. రైతులను నమ్మలరదు లేక చాల హెచ్చుగానున్నవి.

తెలంగాణా రైతులు [వలసవారికొరకు ఆధికారుల విచారించుట, శక్తిలేని ఠికానులిచ్చుట వ్యవహారం] గమనింపవలెనవి: ఈక్రిందివిషయములు వారు చేయుట ప్రసాదించవలెను! మన రైతులకే యీఅ ప్రసాదింపవలెను. అందుచేత నేను ప్రభుత్వమువారికి మనరైతుల కియ్యవలసిన సేవ తరవాత కములను సూచించుచున్నాను.

(౧) వివిధ గ్రామములలో నాగళ్లు, బుడిగములు (Seed drill) లేక ఇట్టిగాముములను నమూనాలకొన్ని తీసివారికిచ్చి ఇట్టివి యుతముల చేయించుకొనుట్లు అంగలాలో [అనేవిధానుండి ఉచితముగా కొట్టి పెట్టి చేయించుట.

(౨) ప్రతిగ్రామములో రైతులకు పశువులకొట్టములకు ఒక నమూనా కొట్టము (మంచిది యు, ఆస్థుకరియు) కట్టించి అవ్వకొరకు నా రైతులు కట్టుకొనుటకు కట్టెమునిరము గానిచ్చి తకావి నక్షీతక ౫ పిండ్లకై ఖస్తుబగా నమూనాచేసుకొనుట.

(౩) ప్రతిగ్రామములో నొక నమూనాపెంట [గుంత] ను సర్కారువారు త్రవ్వించి అ ట్రకారము ప్రతిరైతుకూడా నిర్మించుకొనగా ప్రవ్యకలయుండని ఆజ్ఞాపించుట.

(౪) వివిధభూములకు ఏవిపంటలుతగినవో, ఏవి లాభదాయకములో రైతుల కెర్పరచి చెప్పుటకు ప్రతి తాలూకాకొక వ్యవసాయాధికారి (Demonstrater) నేర్పాటుచేసి ఆతడు అన్నిగ్రామములు జారీచేయునట్లేర్పాటు చేయుట. రైతులకు ప్రోత్సాహంబులకు విత్తనములు ఉచితముగా పప్లై చేయించుట.

౫. విజారాష్ట్రములో మహబూబునగరువంటి జిల్లాలో కొన్ని తాలూకాలలో ప్రతిచదరపు మైలులో ౬౦౦-౭౦౦ మంది దనక జనసమ్మర్దము [Density] కలదు. అట్టిచోటులో ఆధారములేని జనులను మన తెలంగాణాను సూచించిన ప్రదేశములకు వలసపోవుటకు ప్రోత్సాహము కలిగించుట.

౬. వ్యవసాయశాఖవారు తెలంగాణాలోనున్న పెద్ద ల పారతోపులు, సంతల, తిరుణాల తిరిగే సూచించివారితో అచ్చట ఆద చేయించుట వనుకొని యుద్ధకాలమున రాష్ట్రమంతట ఇం పించనవసరమో చేయించుట.

౭. రైతులకు అభివృద్ధిమార్గములను తెలుగులో రైతులభాషలో కరపత్రముల మూలముగా ప్రకటించి పంచిపెట్టుట. మద్రాసు రాజధానిలో వారాంతేకారు భాషలలో వ్యవసాయ శాఖవారు అనువుపడియులు [Tracts] లనేక సంకర్షనములు మంచి ప్రకటించి గ్రామగ్రామమునకు ఉచితముగా పంచిపెట్టుచున్నారు. ఆది మనశాఖవారలకు తెలియనిది విశేషము, మరియు మన రైతు శాఖవారిట్లు ట్రాక్టులనువివరమూల్యానా ఇట్లా వ్యవహారము చేయుచున్నారో ఇప్రకారమై మునగానే వ్యవసాయ శాఖయను వ్యవసాయాధికారులను నియమము అన్నింటిని తెలుగుకనే గ్రామగ్రామమును ప్రచారము చేయవలెను.

౮. విద్యా, ఆరోగ్య సౌకర్యములు పొలపొట్ల లేనివి తెలంగాణాలోనికెదు. ఆది మనము తర్వతమునకు కొన్ని ప్రభుత్వమువారు తరయమునకు చాల శ్రద్ధ తీసుకొనవలసి యుండును.

౯. తెలంగాణాను వలసవారి సౌకర్యార్థము మన రాష్ట్రములో గల ప్రత్యేకాధికారిని ఉపయోగించవలసిన యుండుమును గూడ మరియు పరిశీలనవ్యేదిగా ఉపయోగించుకొనవలెను. మనరాష్ట్రములో ఖాల్సాయుల్లాకాలు భిన్నములగుటకు మస్తులు, జాగీరులు, పంస్థానాలు, పాయిగాలు, రాష్ట్రములో మగోద కలదు భాగములు వ్యాకరించుకొని నిను రైతులకు నాశాకట్టములు పోకల్యము ఉన్నయందము అందరమను తెలియును. ఈ ఆ కోట్ల రైతులకి ప్రతిభాపృష్టము. వారి లేక మరియు తలక్రిందు లేనివి పొలాలును నాయమార్గము, ఆరోగ్యశాలలు లేవు, బహుమందికి సరకులేము, పట్టాలు తక్కువ. పన్నువసూలుకు అధికారులతో తప్పనిచ్చ యున్నవి. వీనిలో మొదట్టుకొనిన ధర యను సవరించుగును. చిన్న చిన్న వివాదములను తీర్పుచేసుకొను నిరించి కచ్చేరి కెక్కిన భర్మరుల. గౌరవనీయమా! అందు చేత వారు తప్పకనే గ్రామములు గ్రామములు నున్నారు. వారికిష్టములనివారిణానుము వీలాం రాష్ట్ర ప్రభుత్వమునకు నాశ ప్రత్యేక కష్టాలు ఏర్పాటు చేయవలెను.

౧౦. తెలంగాణాను మనకన్నను తెలిసినదిరను ఇక ముందురాష్ట్రములు ప్రాధాన్యత్తిని పరచవలసి అధికమవచ్చును. ఇట్టి యమకులకు చిన మన ఆట విచారములోనికి తిరికెనవి యూరాష్ట్ర రైతులను అభివృద్ధికరములగు సూచనలు చేయుటకు మన ఆట విచారణ పంపనము నారు ఆటైతి నాయకులేనా!

ఇప్పటికే చెప్పినదియు చాల పెరిగిపోయినది. మనరాష్ట్రములోని విద్యావంతులు, ముఖ్యముగా వ్యవసాయకులు భూస్వాములు, తమ యెక్కువనకొట్టి యుగనను సూచ్చుకొనవలసిన సూచనలు తెలుగునేర్పిన్నారా ప్రకటించుటగా. మరియు ప్రభుత్వమువారును ఒకటే రాష్ట్రము తెలుగు ప్రత్యేకమైన గోలకొండ పత్రికన్నారా వ్యవసాయసంబంధమైన వ్యాసములను ప్రతిదినము పత్రికలో ప్రకటించు చేయునుగా కాక.

శిశువుమార్కు గుర్తు

# సువాసనగల

# ఆముదము

(పరిశుద్ధమైనది, గ్యారంటీ)

ఈ ఆముదము ఎన్నటికిని సంగయుండక, మంచి వాసన, రుచి కలిగియుండును. ఇది మధురముగాను, సువాసనగాను యుండును. కనుక అందరును సులభముగా తీసుకొనగలరు.

ఇది పసిపిల్లలకు, సున్నితమైన ప్రకృతిగలవారికి వరప్రసాదము.

(అన్ని చోట్లను దొరుకును)

# ది ఇన్డొ స్వీసమాన్యు ఫాక్చరింగ్ కంపెనీ

(హైదరాబాదు—దక్కన్)

చేత తయారు చేయబడినది.

## జై తెల్లే

## సీటిపన్నుల హెచ్చింపు

సికింద్రాబాదు ప్రజల దుర్దశ

కంటోన్మెంటువారు [illegible]

[illegible]

ఆ. వే. దత్తాత్రేయ శర్మ.

[illegible]

---



## ఆంధ్ర మహాసభ

చతుర్థ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ అతిదిగ్విజయముగ జరిగినదనివిని అమితానందభరితుడనైతిని. [illegible] ఆంధ్రమహాసభా స్థాయిసంఘపక్షమున [illegible] కర్తలకు కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను. మా స్థాయిసంఘ కార్యక్రమములో ఆంధ్ర రాష్ట్ర మంతటను సంచరించుచుండుటచేత [illegible] వీక్షించు భాగ్యము కలుగలేదు. [illegible] అవకాశము కలుగలేదు.

[illegible]

సంఘములను స్థాపించవలసియున్నది. ఇతర [illegible] జయప్రదముగ జరుగుట సంతసముగనున్నది. నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ [illegible] ఆంధ్రోద్యమమును త్వరలో సాగింపబూనుకొని యున్నాడను.

సుసర్ల శ్రీరామ కృష్ణింహం
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రమహాసభా స్థాయిసంఘము, బెజవాడ.

---




## తల్లినిచంపినబిడ్డ

[illegible]

### [illegible] గారుల గాంధీభాకవోప్పులు

[illegible]

### [illegible] సమాధువేయులు

[illegible]

### [illegible] సాహిత్యపు [illegible]

[illegible]

## ఉస్మానియా అనుపత్రి వాడ్డల అడ్డైల మార్పులు

[illegible]

## దొంగ నోట్లు

[illegible]

## సిరిసిల్లసభలో ఆయుర్వేదమునుగూర్చిన తీర్మానము

[illegible]



శ్రీయుత [illegible] గారు

[illegible]

[illegible]

### [illegible] ధన్యవాదములు

[illegible]

## విద్యాశాఖ మంత్రిగారు కిందిఅధికారుల కిచ్చిన ఉత్తరువు

[illegible]

## తోట, కోళ్ళ ప్రదర్శనము

[illegible]

### [illegible] విక్రయశాల [illegible]

[illegible]

### [illegible]

[illegible]

### ఈత రాక మునుగుట

ఈ గతవారములో శాగెఅమ్మాలోని చెరువులో ఒకపిల్లవాడు స్నానమాడుచు, లోతుకు దిగెను. ఈతిరానందున మునిగిపోయెను కొంతసేపటికి బయట తీయబడెను. కాని అంతవరకే మరణించియుండెను.

## ప్రకటన

నిజాంరాష్ట్ర చతుర్థాంధ్ర మహాసభా సిరిసిల్ల సందర్భమున సభాప్రదేశమున ఆంధ్ర జనకేంద్రసంఘముయొక్క "నిజాం రాష్ట్రాంధ్రనిధి"కి సంబంధించిన రసీదుబుక్కు నెంబరు [౨౧] గలది రసీదుల నెంబరు [౫౦౧] నుండి [౫౨౫] వరకుగల శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారిచే వ్రాలు ముద్రగలది పోరపాటున పోయినది. కావున దేశీయులెవరికైన జాడ తెలసిన తెల్పి ఆంధ్రనిధికి సాయము చేసినవారు కాగలరని కోరుచు యిట్టిసంఖ్యగల రసీదులను ఇతరులు యివ్వ డబ్బుయిచ్చి మోసపోకుందురుగాకయని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు
కేంద్రసంఘ ప్రచారకుడు.

## ప్రకటన

ఇందుమూలకముగా సమస్త జనులకు తెలియపరుచున దేమనగా, వరంగల్ గిర్మాజిపేట చౌరస్తాలోనున్న రేగొండ వారిమూలుగారి యిండ్లు వగయిరాలకు మేము హక్కుదార్లమైయుండగా ఇతరులు ఆయిండ్లను అన్యాక్రాంతము చేయ ప్రయత్నించుచున్నారు. కాబట్టి యెవరుగూడ ఆయిండ్లను కొన్నా, హిబాచేయించుకున్నా లేక గిర్వీపెట్టుకున్నా ఆ నష్టము వారే భరించవలసి వచ్చును. తర్వాత మాపై యెంతమాత్రం జిమ్మేదారి వుండనేరదు. ఈ విధముగనే కరపత్రములద్వారా ప్రకటింపబడినది.

ఇట్లు
వరంగల్. 13-4-45 ఫ. } చెరుకు కాంతయ్య, చెరుకు రాజమౌళి.

## మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

# ప్రకటన

౧౯౩౬ ఫిబ్రవరి ౩ తేదినుండి కొన్ని ప్రయాణికులబండ్ల రాకపోకలకాలములలో సూచింపబడిన కొన్నిమార్పులు ౧౯౩౬ జనవరి ౨ తేది ప్రకటనలో సూచించబడియుండెను. మార్పులు యిపుడు రద్దుచేయబడినవి. ఈ అన్ని బండ్లను హాయిదరాబాదు (బి. జి.) సికింద్రాబాదులకు యిప్పటివలెనేవచ్చుచు బోకుచుండును.

చీఫు ట్రాన్సు సూపరింటెండెంటుగారి ఆఫీసు
సికింద్రాబాదు — దక్కన్
తేది జనవరి ౧౬, ౧౯౩౬

ఇ. డబ్ల్యు. స్లాటరు
ఆఫీషియేటింగు చీఫు ట్రాన్సు. సూపరింటెండెంటుగారి (ఆజ్ఞవలన)

## మ. ఘ. వ. నిజాంసంస్థానపు రైల్వే

# మహాశివరాత్రి

# శ్రీశైలము

౨౧ ఫిబ్రవరి ౧౯౩౬ నాడు

## మహాశివరాత్రిరోజున

# శ్రీశైలములోని

మల్లికార్జున జ్యోతిర్లింగమును పూజింపుడు!
దగ్గరదారి

## నైజాం రైలు మార్గమే!

కర్నూలుటౌను (ఎమ్. ఎస్. రైల్వే)కు టిక్కెట్లుకొనుడు.
అక్కడినుండి

౧. ఆత్మకూరుకి మోటారుబస్సు
౨. పెద్దచెరువుకుబండ్లు
౩. శ్రీశైలముకు డోలీలు (లేక నడక)


కర్నూల్ టౌనునుంచి శ్రీశైలమును ౩ రోజుల ప్రయాణము. ఇతర మార్గములద్వారా నైనను దుర్గమ మార్గములగుండా ౫ రోజుల ప్రయాణము.

ద్రోణాచలం, సికింద్రాబాదు, హాయిదరాబాదులనుండి కర్నూలుటౌను (ఎమ్. ఎస్. రైల్వే) కు అనుకూలములగుబండ్లు, కనెక్షనులు కలవు.

చీఫు కమర్షియల్ మేనేజరుగారి
(ఆజ్ఞవలన)

## మా ఏజంట్లు

సికింద్రాబాదులో మార్కెట్ స్ట్రీటులో మాసతిబుకి డిపోవారిని మా పత్రికకు ఏజంట్లుగా అంగీకరించినాము. పత్రికలు అక్కడ కొనుటకు దొరకగలవు. —వ్యవస్థాపకుడు



గోలకొండపత్రిక
యువనామ సం౹౹ పౌష్య బ౹౹౧౩
సోమవారము

## హరిజనులు

క్రొంతకాలమునుండి యావద్భారతదేశమును కలవరపెట్టుచున్న కవితా హరిజనసమస్యలో గతవారమందు హరిజనులకు మొదటి విజయమును కలిగించుటకు ప్రభుత్వాధికారులు తోడ్పడినందుచే హరిజనులలో ఆందోళన చాల వరకు తగ్గగలదని నమ్మవచ్చును. కవిత యనునది బొంబాయిరాష్ట్రములో నొక గ్రామము. అక్కడ హరిజనులు పాఠశాలలో చదువుకొనుటకు పోగా సవర్ణులు ఆటంకపరచుటచే యింతకాలముగా జరుగుచున్న కలవరము పుట్టియుండెను. మొన్న జనవరి ౧౩ వ తేది నాడు ప్రభుత్వాధికారి కొందరు పోలీసులతోకూడపోయి, హరిజనులను పాఠశాలలో కూర్చుండబెట్టించెను. సవర్ణబాలురను వారితోకూడ కూర్చుండియుండిరి. కాని సవర్ణులు యెట్టిఅల్లరియు చేయలేదని వార్త తెలుపుచున్నది.

దీనినిబట్టిచూచిన ప్రభుత్వమువారు పట్టుబట్టినచో హరిజనులకష్టములు ఎంతసులభముగా తీరగలవో తెలియవచ్చును. ఈసందర్భమున మనరాష్ట్రములో నిరుడు ఖమ్మంలో తృతీయ నిజాంరాష్ట్రాంధ్రమహాసభలో నిమ్నజాతుల అభివృద్ధి కోరుతీర్మానము చర్చకురాకుండ చేయబడిన ఆటంకము జ్ఞప్తికివచ్చుచున్నది. అప్పుడు ప్రభుత్వాధికారులు మహాసభవారిని ప్రతికూలాందోళనకారులను ఒకరిరొకరు రాజీపడుటకు వదలివేయక ఖండితముగా నిమ్నజాతులపక్షమునాదరించియుండినచో నిమ్నజాతీయులకు ఎంతసంతోషము కలిగియుండునోయని అనిపించుచున్నది. ఈన్యాయముకలుగజేయుట అధికారులకు గొప్పకష్టమైనపనికూడ కాదనునది స్పష్టమే. ఈసంవత్సరము దైవానుగ్రహమున అట్టిప్రతికూలాందోళన లేకుండుటవలన యెట్టి ఆటంకముగాసిలేక నిమ్నజాతుల అభివృద్ధిని గూర్చిన తీర్మానము మోదించబడియుండుట సంతోషకరము.

## స్త్రీయొక్క పొట్టలో యినుపకడ్డీలు దూసికొనిపోవుట

(స్వకీయ విలేఖరి)

జనవరి ౧౬ వ తేది సికింద్రాబాదునుండి హైదరాబాదుకు వెళ్లుచున్న ఒకమోటారు యినుపకమ్ములను తీసికొనిపోవుచున్న ఒక ఎద్దుబండితో డీకొనుటచే హుసేన్‌సాగరు కట్టపై చాల ప్రమాదము జరిగెను. మోటారులో డ్రైవరుతోకూడ నుండిన ఒక ఆడుదానికడుపులో గుండా అకడ్డీలు దూసికొని వెలువడెను. ఆడుమనిషి చనిపోయెను.

## శ్రీ ఛత్రపతి శివాజి,సర్దారుని వీరగీతపు రికార్డుల నిషేధము

హిజ్ మాస్టర్స్ వాయిస్ గ్రామఫోను కంపెనీవారి ౨-౧౧ నంబరుగల రికార్డులు మనరాజ్యములోనికి ప్రభుత్వవర్గముయొక్క అభిప్రాయానుసారం, ప్రభువుగారు నిషేధించియుండిరిగదా? అరికార్డులలో శ్రీ ఛత్రపతి శివాజి మహారాజుగారి సర్దారగు మురారుబాజీయొక్క పొవాడా (వీరగీతము)గలదు. అందులకై అవి నిషేధింపబడినవట. (రహబర్)

### తోటకూర్ల ప్రదర్శన ప్రారంభము

౨౬ ఇస్ఫందారురోజు సాయంత్రము ౪ గం. కు: తోటకూర్ల ప్రదర్శనమును, మహారాజా సర్ కిషన్ ప్రసాదబహదరువారిచే ప్రారంభింపబడును.

### అనుమానపుశవము

నిజామాబాద జిల్లాలోని కొండూరుగ్రామపుచెర్వులో, ఊరుపేరు తెలియనిఒక హిందూపురుషునిశవము తేలినది. పంచనామా చేయునపుడు కొన్ని మందుగోలీలు బయటపడినవి. కాని వైద్యులుమాత్రము నీటమునిగినందున చచ్చెనని అభిప్రాయపడిరి.

## బంగారుధరలు

### హాలికల్దారు మారకపు రేట్లు

౧౫ ఇస్పందారు ౩ గంటలకు, స్థానికవ్యాపారులకు బొంబాయినుండి వచ్చినతంతిప్రకారం మారకపురేట్లుఈ విధముగానున్నవి.

| | | |
|---|---|---|
| | కల్దారుమారకము | |
| విక్రయమునకు | | ౧౫-౧-౨-౬ |
| క్రయమునకు | | ౧౫-౧౧-౬ |
| | బంగారము | |
| విక్రయమునకు | తు ౧కి | ౪౧-౬-౦ |
| క్రయమునకు | తు ౧కి | ౪౧-౨-౦ |
| | వెండి | |
| విక్రయమునకు | తు ౧కి | ౦-౯-౬ |
| క్రయమునకు | తు ౧కి | ౦-౯-౦ |

## జైలునుండి అందరు పారిపోయిరి

పర్భనీజిల్లాలోని హింగోలితా౹౹లో తాజీరాతు ౩౦౭ దఫాప్రకారం శిక్షకశాఖవారు నలుగురిని రిమాండు జేలులోనుంచి యుండ సమయముకనిపెట్టి అందరు పారిపోయిరి. ర.న్యూ.

## రజతోత్సవ విశేషాలు

### జుబిలి ఫిల్ము

రజతోత్సవ సందర్భమున విశేషములనుగూర్చి ఫిల్ముతీయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది ౬ వేలఅడుగులపొడువుండును, శ్రీయుత మోతీలాల్‌గారి పెండరు అంగీకరింపబడినది. చలనఫ్టటుగకి ౨౫ చొప్పున కేంద్ర సంఘము డబ్బు సమకూర్చగలదు.

జుబిలి ప్రదర్శనపు ప్రకటన సంఘము పైసంఘములో నీక్రింద యధికారులు గలరు:—

అధ్యక్షుడు—అలియార్‌జంగ్;ఉపాధ్యక్షుడు—లెఫ్టినెంట్ కర్నల్ జి.టి డెన్స్; కార్యదర్శి ఇనవులలి బేగు. సభ్యులు నవాబు హైదర్‌జంగుబహాదరు. మెహరలీఫాజిల్. ఆర్.వి.పిల్లేగారలు:—జుబిలిప్రకటనలకై ఇంకొ ౧-౨౦౦౦ లు వ్యయపరచుటకు మంజూరు చేయబడినది. ఈ మొత్తము అసాధారణ వ్యయములకై ప్రత్యేకింపబడిన ౫౦౦౦౦రూ.నుండి తీసికొనవలయునని నిర్ణయించబడినది.

### దీపావళులు

రజతోత్సవ సందర్భమున పెలుతురు వెదజల్లు ఏర్పాట్లు జేయుటకు గట్టిప్రయత్నములు జరుగుచున్నవి దీపములు అతినిపుణతతో వెలిగింపబడును ఇందుకు రూ ౫౦౦౦౦లు మంజూరి చేయవలయుననియు. ఇట్టిముఖ్యసమయమందు తగురీతిగా దీపారాధన చేయకుండుట భావ్యముకాదనియు ప్రదర్శన కమిటివారు జుబిలి కేంద్రసంఘమువారిని కోరియున్నారు.

### ఇండియర్ మ్యూజికు సెలూన్

రజతోత్సవ సందర్భమున ఇండియన్ మ్యూజిక్ సెలూనువలని ఆదాయము ౭౦ వేలని అంచనా వేయబడినది. అందుకు ౬౫వేలరూ. వ్యయపరచుటకు మంజూరి ఇవ్వనైనది.

### ముల్కీ వస్తువులు

రజతోత్సవ సందర్భమున ముల్కీవస్తువుల ప్రదర్శించుటకుమాత్రమే ప్యావెల్యనులో స్థలము చిక్కును. మన రాజ్యములో సిద్ధపరుపని వస్తువుల ప్రదర్శించుటకు స్టాల్సు ఏర్పాట్లు చేయనైనవి.

### బాలభటులు

జుబిలి సందర్భమున ఒక గొప్ప బాలభటవిన్యాసమున కేర్పాటులు జరుగుచున్నవి. అందు భారతదేశ సంస్థానముల నుండి బాలభటులు అహ్వానింపబడెదరు. వేలకొలది బాలభటులు వచ్చుచిహ్నము లగుపడుచున్నవి. వారలందరు నుబాలభటకేంద్రస్థానమున(Head quarters) న విడియుందురు. ప్రదర్శనములు, నాటకములు, రోవర్సు, పెట్రోల్ నాయకుల. మహాసభ వీరి మూడురోజుల కార్యక్రమములో గలవు.

### లాటరీ

రజతోత్సవ భాగములో మోటారులలాటరీ లవ్యవస్థ జేయవలయునను ప్రతిపాదనపై ప్రదర్శన కమిటీవారు విచారించి. తుదకు అదికూడదని నిర్ణయించిరి.

### ధన్యవాదములు

నాగపూరు వర్తకసంఘమువారు, మ.ఘ.వ. నిజాంప్రభువుగారికి రజతోత్సవ ధన్యవాదము లంపు తీర్మానమంగీకరించిరి.

### ప్రభువు సందేశపు రికార్డులు

రజతోత్సవ సందర్భమున మ.ఘ.వ. ప్రభువుగారిసందేశము గ్రామఫోను రికార్డులో నింపబడును. అందుకై ఒక గ్రామఫోనుకంపెనీకిఆజ్ఞ కూడా నివ్వనైనది.

బాగఆమ్మాలో:—

రజతోత్సవ సమయమున జనుల సౌకర్యార్థమై టెలిగ్రాఫు ఆఫీసు నిర్మింపబడును

### మసీదులో రాత్రిపాఠశాల

ఔరంగాబాద జిల్లాలో నున్నపాత్రి అనున్నది. ఇక్కడికి మోటారు సర్వీసు గలదు కాని సడకు మంచి స్థితిలో లేదు. గతవారములో ఔరంగబాద సదరు మొహతమీం విద్యాశాఖ గా రిచటికి వచ్చియున్నపుడు వీరి అధ్యక్షతన స్థానిక మహమ్మదీయుల సభ జరిగినది అక్కడి చౌకు మసీదులో ఖురాను బోధించుటకును, రాత్రి పాఠశాల పెట్టుటకును నిర్ణయింపబడెను. వాజుగూడ జరిగెను. ఒక న్యాయవాది మహమ్మదీయులను ప్రబోధించెను.

తుదకు ప్రతిలాలూకా స్థలములందును ఇటులనే ముఖ్యోపాధ్యాయులు మహమ్మదీయ సోదరులయెడ సానుభూతి చూపినమహమ్మదీయులకు ఎంతో లాభము కలుగునని రహబరు పత్రిక ఆశించుచున్నది.

## టాంకుల స్వాధీనము

అబిసీనియనులకు యుద్ధమునకు పూర్వము టాంకులవలేలేవు. వీరు అధునిక పద్ధతులను గ్రహింౘతురుగూడాను. కాని ఇప్పుడు మాత్రము ౨౪ టాంకులు అబిసీనియులకు చిక్కినవి వీటిని వాడుకొనుటకు ప్రత్యేక శిక్షణముగూడా నివ్వబడుచున్నది.

మొన్న నే ౧౧ జనవరిరోజు బెండినదును కనుమవద్ద జనరలు అయాలుగారి సైనికులలోని కొందరు అబిసీనియనులు ఇటాలీయుల టాంకులను పట్టుకొన గట్టిప్రయత్నములు చేసిరి. కనుమలోనున్న ౧౧ టాంకులను కనిపెట్టి రాత్రియంతయు కనుమ రెండువైపుల రాళ్లను పెట్టిరి. ప్రొద్దున్నే పోవుటకు టాంకులకు వీలులేకుండెను. ముందు గుంపుగావచ్చి అబిసీనీయులు అపుడిటాంకులను పట్టుకొనిరి. ఇట్టాలీయు టాంకులనుంచి తుపాకిగుండ్లుగురిపించిరి. ఆ గుండ్లఘాటికి కొన్నిసందల అబిసీనీయులు చనిపోయిరి.అయ్యినా టాంకుల వశపరచుకొనిరి.

### యుద్ధము అవివేకమగు కార్యము

పోపుగారు యుదమునుగురించి ఇట్లు అభిప్రాయపడుచున్నారు:—

యుద్ధము అవివేకమగు కార్యము ఇతర సంరక్షణోపాయము లేనప్పుడు శత్రువులు ఎదిరించినచో చేయబడు యుద్ధమే ధర్మబద్ధమైనది. శాస్త్ర (సైన్సు) సహాయమునుబొంది మానవుల ధ్వంసము చేయుట ఘోరము.

### సంధి రాయబారములు

కొన్నిదినములు ముందు, రాయబారము కుదుర్చుటకు ప్రయత్నము జరిగియుండెనుగదా! అప్పుడు ముసొలిని దానిని నిరాకరించియుండెను. ఇపుడదేమోకాని ముసొలినివైఖరి మారినది. ఈసారి రాజీషరతులు సూచింపబడిన అవి అదరింపబడునని ప్రముఖులు అభిప్రాయపడిరి. కాని, ఈషరతులను ముందుపెట్టువారెవరు?ముసోలీని పెట్టటయా—అది అలౌకము. ఇక అబిసీనియావారు. "అగుకొంచము" అనుచున్నారు. ఫ్రాన్సు బ్రిటనులు మళ్లీ ఈఫందాలో చిక్కుటకు సమ్మతింపరు. ఇకమిగిలినది జాతిసమితి, నిజంగా జోక్యమువుచ్చుకోవలసినదిగూడా అదియే. సమితిసమావేశము ఈనెల ౨౦ తేదిన జరుగును. సభ్యులవైఖరిబట్టిజూడ రాజీయేమొగాని ఆంక్షలతాళ్లనే బిగింపనున్నారని స్పష్టపడగలదు. అమెరికా ప్రభుత్వమువారి ప్రకటన ఆంక్షలబలపరచవలయుననియే తెల్పుచున్నది.

### బాల్డ్విను పదచ్యుతులయ్యెదరు

మొదటిసంధులకై ప్రయత్నపడిన హోరుగారికి గాజీనామానిప్పించి వారిస్థానము నాక్రమించిన బాల్డ్వినుగారును, ప్రధాన మంత్రిపదవిని వదలుకొనవలయునని వారిమిత్రులు సలహానిచ్చుచున్నారు.

## బ్రిటిష్ రెడ్ క్రాస్‌పై ఇటలీ బాంబులు

డెస్సానగరానికి.౧౫ మైళ్ళ ఉత్తరమునను న్న వాల్డియనగరముపై జనవరి ౧౬వ తేదినాడు యిటలీ విమానములనుండి బాంబులువర్షించెను. మూడువిమానములా పని చేసెను. బ్రిటిషుపౌరుని నాయకత్వమున పని చేయుచున్న రెడ్ క్రాసుపై బాంబులుపడెను.గంటకాలముయిట్లాజరిగెను. నగరములో సగము భాగము కాలిపోయినది, ౧౪ మందిమరణించిరి. ౩౫గురికి గాయములయ్యెను.

## ఇండియాలో వ్యాపారవృత్తి విద్యాకళాశాల స్థాపించుటకై పిట్మన్ గారిరాక

బొంబాయి: జనవరి ౧౪:—

పిట్మన్ షార్టుహాండుపద్ధతిని కనిపెట్టిన వారగు సర్ ఇసాక్ పిట్మన్ అండ్ సన్సు కంపెనీడైరెక్టర్లలో ఒకరగు ఐ.వి. పిట్మన్ గారుత్వరలో భారతదేశమునకు వచ్చెదరని తెలియుచున్నది. ఈషార్టుహాండుపద్ధతి ప్రపంచమున పేరుబడిసినది అందరికిని తెలిసినదే.

భారతదేశమున "కరస్పాండెన్సు" కళాశాలలు, "పబ్లిషింగు హౌసెస్" స్థాపించుటకు వీలగునేమో చూచుటకు వీరు వచ్చుచున్నారు. తగువిచారణ సలిపినతర్వాత పరిస్థితులు అనుకూలముగానున్నవని తోచినపక్షమునలండనులోనున్న "కరస్పాండెన్సు" కళాశాలవంటి కళాశాలనొకటి బొంబాయిలోస్థాపించెదరు. ఇందులకు వీరు భారతప్రభుత్వ విద్యాశాఖవారి సహాయ మపేక్షించెదరని తెలియుచున్నది.

### కొచ్చిన్ రేవును గూర్చి మద్రాసు, కొచ్చిన్ ప్రభుత్వములకు వివాదము

కొచ్చిన్ రేవునుగూర్చి మద్రాసు ప్రభుత్వమునకును కొచ్చిను ప్రభుత్వమునకును జరుగుచున్న వివాదమును పరిష్కరించుటకై ఇండియా ప్రభుత్వమువారు యిదివరకు బొంబాయి హైకోర్టు జడ్జిగనుండి విరమించికొనిన యస్. యస్. పార్కరుగారు అధ్యక్షులుగ నుండు ఒక న్యాయసంఘమును ఏర్పరిచిరి. ఈ విచారణలో మద్రాసు ప్రభుత్వపక్షమున సర్ అల్లాడి కృష్ణస్వామిగారును కొచ్చిను ప్రభుత్వపక్షమున టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారును వాదించెదరట.

### తమిళనాడు రాజకీయ సమావేశము

ఇది ఈనెల ౨౫, ౨౬ తేదులలో కారైకుడిలో జరుగనున్నది.

### అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

అఖిలభారత చేతిమగ్గపు నేతకు సంబంధించిన ప్రదర్శనమున్ను, పోటీపరీక్షయు ఢిల్లీలో ఫిబ్రవరి ౨౫వ తేదినుండి ఏప్రిలు ౫వ తేదివరకు జరుగును. పోటీలో గెలిచినవారికి వెండి, బంగారు పతకములు బహూకరించబడును. ఇండియా ప్రభుత్వమువారు దీని ఖర్చులకై ప్రత్యేకముగ కొంతధనము మంజూరుచేసిరి. ఈపోటీకి పోదలచువారు వెంటనే కార్యదర్శికి దరఖాస్తు పంపుకొనవలెను.

### హరిజనుల నితరమతములలో చేరనీయకుండుటకు యత్నాలు

డాక్టర్ అంబేడ్కర్ గారి మాటవిని హరిజనులితర మతములలో చేరరాదని ప్రచారము చేయుటకుముందు నిఖిలభారత సంఘమునొకదానిని సమావేశపరచుటకు ఏర్పాటులుపూర్తిగావచ్చుచున్నవి. దీనికికార్యదర్శి బి.జే. దేవరూకర్ గారు. అధ్యక్షతవహించుటకు రావుబహదర్ ఎం.సి. రాజా, యం.ఆర్. జయకర్, బూలాభాయిదేశాయి, నాసికమఠం శంకరాచారిపీఠస్థులు వాలుగులలో ఆడుచున్నవి. ప్రసిద్ధహిందూనాయకులు యీసభకు రావలెనని సనాతనసంఘమువారు కోరుచున్నారు. హరిజనులు, సవర్ణులునుకలిసి ప్రవేశించుటకు కొన్ని దేవాలయములను ప్రత్యేకముగ నిర్మించుటకు కూడ యత్నములు చేయబడుచున్నవి.

## నవ్యసాహిత్త పరిషత్తు

### చతుర్థ సమావేశము

ఈనెల ౨౪—౨౬ తేదీలలో<br>
కాకినాడలో జరుగుతుంది<br>
శ్రీ శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు<br>
ప్రారంభోత్సవము చేస్తారు<br>
శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు<br>
సభాధ్యక్షత వహిస్తారు<br>
పరిషత్సభ్యులూ, అభిమానులూ<br>
దీన్నే ఆహ్వానంగాఎంచి దయచెయ్యవలె

"ఒవరిక" శివశంకరశాస్త్రి<br>
కాకినాడ పరిషత్సభాపతి

### భారతమహిళా విశ్వవిద్యాలయ పరీక్షలు

ఈపరీక్షలు హైద్రాబాదు (దక్కన్)లో ౨౧వ తేదినుండి ఏప్రిలు ౧వ తేదివరకు సుల్తాన్ బజారులోని బాలికల ఉన్నతపాఠశాలలోజరుగును. ప్రవేశపరీక్షయు, యస్. ఎ. ఏ. పరీక్షయు మార్చి ౨౧వ తేదినుండి ప్రారంభమై మార్చి ౨౭వ తేదినాడు ఖతమగును. యఫ్. వై.ఏ. మరియు జి.ఏ.పరీక్షలు ౧ఏప్రిలునాడు ప్రారంభమై ౭ ఏప్రిలునాడు ముగియును.

పరీక్షలో కూర్చుండదలచువారు ప్రవేశపరీక్షకును, యస్.వై.ఏ. పరీక్షకును అయినచో ౨౧ జనవరిలోగాను, యఫ్.వై.ఏ. మరియు జి.ఏ. పరీక్షలకైనచో ౨౫ జనవరిలోగాను దరఖాస్తులను బొంబాయిలో సదరువిశ్వవిద్యాలయ కార్యాలయమునకు చేరునట్లుపంపవలెను. ఆటుపైనిచేరు దరఖాస్తులు అంగీకరించబడవు. విద్యార్థినుల యొక్కయు, ఖాన్గీ అభ్యర్థినుల యొక్కయు దరఖాస్తులతోగూడ పరీక్షరుసుములు యీసంస్థకు జనవరి ౧౫వ తేదినాటికి చేరవలెను. అని పైబాలికల ఉన్నతపాఠశాల ప్రిన్సిపాలుగారు తెలుపుచున్నారు.

### చెఱకు పంట వ్యాప్తి

తంజావూరు డెల్టాలో ధాన్యపుపంట యేమియు గిట్టుబాటు కాకుండుటచే అక్కడి మిరాసీదార్లు ధాన్యములనుమాని చెఱకుపంటను పండించుటకై చాల ఆతురపడుచున్నారు. ఆచెఱకును అక్కడనే వినియోగించుటకై చక్కెర చేయు యంత్రములను స్థాపించెదరు.

## ఉద్యోగులనుతగ్గించుటలో ప్రభుత్వము గమనించవలసినసూత్రము

### బర్మాహైకోర్టు ప్రధానన్యాయమూర్తి ఒకకేసులో చేసిననిర్ణయము

ఉద్యోగులను తగ్గించవలసి వచ్చినపుడు ప్రభుత్వమువారు గమనించదగిన సూత్రమునొకదానిని బర్మాహైకోర్టు ప్రధానన్యాయమూర్తిగారు యీజనవరి ౧౦వ తేదినాడిచ్చిన ఒకతీర్పులో తెలిపిరి. బర్మారాష్ట్రీయప్రభుత్వమువారి ఒకశాఖలో ఉద్యోగముచేయుచుండి నమౌంగ్-బి-టన్ అనువాడు రిట్రెంచిమెంటు (ఎక్కువమంది ఉద్యోగులను భరించలేక కొందరినితీసివేయుట)లో తీసివేయబడియుండెను. తననట్లు అక్రమముగా తొలగించినందుకు రూ ౫౦౦౦౦ లను నష్టపరిహారమొసగవలెననియు, పాపరుదావా చేయుటకనుమతి నీయవలెననియు ఆతడు ప్రధానన్యాయమూర్తి యగు సర్ ఆర్థర్ పేజిగారి సన్నిధిలో అర్జీపెట్టుకొనెను. అఅర్జీని త్రోసివేయుచు, న్యాయమూర్తిగారు "రిట్రెంచిమెంటు భయంకరమే కాని అదితప్పదయ్యెను......... ఉద్యోగులను తొలగించుటలో న్యాయప్రకారము నేను చేయగలిగినచో మొదటకుటుంబ పోషణభారము లేనివారిని, అటుతర్వాత వివాహమైబిడ్డలులేనివారినితొలగింతును......... నేనుగొప్పకుటుంబీకుడనగుటచే బిడ్డలుగలతండ్రులు, ఉద్యోగమూడినపుడు పడుపాట్లను ఊహించగలను... ......ఉద్యోగులను విధిలేక తగ్గించవలసివచ్చినందున ప్రభుత్వమువారు చక్కగాయోచించి యిన్యాయమని తోచినవిధమునచెసియుండిరి"

### విల్లింగ్డనుసతికి కానుకకై ప్రయత్నము!

విల్లింగ్డనుగారితోకూడ వారిసతియు రానున్న ఏప్రిలులో భారతదేశము వదలనున్నది. ఆమెభారతదేశములో చాల గొప్పసేవ గావించినదనియు, కావున ఆమెను తుదిసత్కారమును చేయుటకై అందరును చందాల నీయవలసినదనియు యగ్జిక్యూటివ్ కౌన్సిలర్ల భార్యలును, యితరులగు ఉన్నతోద్యోగియుల భార్యలును విజ్ఞప్తి చేయుచున్నారు.

## బ్రహ్మాండమైన ఉక్కు యినుముల యంత్రాలయము

కలకత్తాకు చేరువనున్న బెలూరిలో బ్రహ్మాండమైన ఉక్కు యినుముల యంత్రశాలయము స్థాపించబడెను. "నేషనల్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ" వారు దానిని స్థాపించిరి. దాని ప్రారంభోత్సవము ప్రముఖవ్యాపారుల సమక్షములో జనవరి ౧౫వ తేదినాడు జరిగెను. ఆ సంవత్సరమున [illegible] యినుపవస్తువులు, ఉక్కు [illegible] తయారుచేయబడుటకు [illegible] ఏర్పాటు ర్యమయ్యెను.

### దక్షిణాఫ్రికాలో భారత ప్రభుత్వపు ఏజంటు వివాహమునకు అక్కడి కాంగ్రెసువారి ఆటంకము

దక్షిణాఫ్రికాలో భారత ప్రభుత్వపు ఏజంటుగానున్న సర్ రజాఅలీగారు కింబర్లీ నాస్తిక్యురాలగు సామిఅను దక్షిణాఫ్రికా హిందూయువతిని వివాహమాడదలచిరి. ఆమె ఇస్లాంమతమును స్వీకరించునట. ఈ వివాహము జరిగినచో అక్కడి భారతీయులకు చాల హానికలుగును కాన దానిని జరుగనీయకుండ చేయవలసినదిగ యిండియా ప్రభుత్వమువారును, మహాత్మాగాంధి, సరోజని నాయుడు, శ్రీనివాసశాస్త్రి, సర్. [illegible], సర్ [illegible] మహారాజసింగ్ గార్లు రజా అలీగారిని కోరవలసినదిగ దక్షిణాఫ్రికాలో భారతీయ కాంగ్రెసువారు [illegible] కోరుచున్నారు.

రజాఅలీగారి భార్య చనిపోయినది కావున యీ వివాహము జరుగుచున్నది. ఈసామిఅను కన్య భారతీయ క్రైస్తవురాలు అని కొందరనుచున్నారు. నిజమేదో తెలియుటలేదు.

### మహాత్ముని ఆరోగ్యము

మహాత్ముడు ౧౨వ తేది మధ్యాహ్నమునకు వార్ధానుండి బొంబాయిచేరెను. వారు చాలా అలసటగానున్నారు. కాని ఆరోగ్యము పరీక్షించిన దానిఫలితముగా బాగున్నది. వారితో విశేషముగా ఎవ్వరును మాట్లాడుటకింకను వీలుగుటలేదు.

## వసంతకుసుమాకరము

ఇది సర్వామేహములు కలిగించు వ్యాధులు, అతిమూత్రము మధుమేహము రాచపుండ్లు, క్షయ కాస శ్వేతరక్త ప్రదరములు, చతుర్విధవంధ్యలు, కండ్లమంటలు నిదుర పట్టకపోవుట వగైరా లక్షణముల గుణపరచి ఆయుర్వృద్ధి కొరకు బలము దైహికపుష్టి సంతానము కలుగజేయును ఇందు బంగారము మంచిముత్యము కస్తూరి మిశ్రమము కొండికరి

తు 1 కి రూ 24

శిలాజిత్ కృష్ణాభ్రక సింధూరము

యిది సర్వశుక్లక్షయము క్షయకాస శ్వాసము మూత్రము మూత్రకృచ్ఛ్రము మధుమేహము నిస్త్రాణ పోగొట్టి నరములకు బలము కలిగించును ఇది గ్యారంటీగా ఇయ్య, అతిమూత్రములను నివారించును

తు 1కి రూ 12

మా ఔషధములుగాని, ధర్మములు గాని కోరువారు వ్యాధిని తెలిపినయెడల తగిన అనుపానములను వ్రాసి సప్లయి చేయగలము వి పి ఖర్చులు మీరే భరించవలెను అడ్రసు

శ్రీబాలపరమేశ్వరీ ఆయుర్వేదనిలయము సికింద్రాబాదు రెజిమెంటలుబజారు నెం ౫౩౩౫

ఆయుర్వేదశాస్త్రము శిరోమణి బంగారయ్య

## సీతారాం ప్రైవేట్ యిన్‌స్టిట్యూట్

6613, వెంకటేశ్వర గుడి వీధి సికింద్రాబాదు

స్కూలు సబ్జక్టులు, ఇంగ్లీషు, అరవము, తెనుగు, ఉర్దూ మొదలగు భాషలు నవీన సూక్ష్మ పద్ధతులలో త్వరగా నేర్పబడును ఫీజు స్వల్పము అభివృద్ధి నిశ్చయము వివరముల కుచితము

## గొప్పవేలము

ఆబిడ్‌రోడు గ్రామర్‌స్కూల్ ఎదుట శుక్ర శనివారములు వేలము వేయబడును

౧౦ ౨౨ ఇస్పండియారు ౧౩ ౧౪ తేదీలు, శుక్ర, శని వారములు యందు ౧౦ గంటలకు పైస్థలమున వేలము వేయబడును ఇంగ్లీషు, జర్మను ఫర్నీచరులు అందమైన పెళ్లి ఆర్మ్‌లెండ్ నేవికింపె రివారి హోవియా ఫర్నీచర్ సాగ్వాని శీషము ఫర్నీచరు అందమైనది ప్రసిద్ధ కంపెనీలచే తయారు చేయబడినది పట్టు ఖాలీనులు-మీర్జాపురపు గాలీచాలు జైలులో సిద్ధపరచబడిన ఒడ్డు, పాసువు, సన్నపనిచేసిన జంపుఖానాలు, హిస్ మాస్టర్స్ వాయిస్ గ్రామాఫోను-ప్లైరుప్రూఫు తిజోరీలు, ఎలక్ట్రికవంఖాలు, చిన్న పిల్లల బండ్లు (పెరాంబులేటరు) వెండి సామానులు, మంచి డిన్నరుసెట్లు, ఇంతేకాక యిందు ఉత్తమమైన డ్రెసింగ్‌టేబిల్ సరుకుల వేలము వేయబడును బొంబాయి హైకోర్టుయొక్క గత న్యాయమూర్తిగారి ప్రసిద్ధికెక్కిన ఫర్నీచరు కీ॥ శే॥ ఒక పెన్షన్ జాగీర్దారుగారి సామానులు ఇందు గలవు వాటి ప్రశంస పత్రికాద్వారా కాజాలదు పూర్తి వివరములు ఇంకను క్యాటలాగు సేకరించవచ్చును రెండు రోజుల ముందునుంచి వస్తువుల జూడవచ్చును మంగళవారము నుంచి దినము వరకు స్త్రీలకు ప్రత్యేకము

ఇట్లు

## హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్

వారి

కొన్ని విశేషములు

౧ చిన్నకిస్తులు పెక్కు సౌకర్యములు
౨ ౧౦౦ మొదలు ౧౦౦౦ వరకు పట్టాలు
౩ తనక్కా-నిగ్రాని సర్కారువారిది
౪ గౌరవ డైరక్టర్లు
౫ ప్రభుత్వము వారి స్టాంపుడ్యూటి లేదు
౬ వ్యవస్థ వ్యయములు చాల తక్కువ

మీరు కూడా మా సొసైటి పట్టా కొని ఎంతో ఎక్కువ లాభము పొందగలరు

వివరములకు - హెడ్డాఫీసు ఫతేమైదానము హైదరాబాదు

## బజారు ధరలు

| | | పల్లా 1కి రు అ ప |
|---|---|---|
| బక్షీ గోధుమలు | | ,, ౧౪-౧౪౪ |
| గోధుమలు జెలాల్య మొ॥ | | ,, ౧౩-౧౩౪ |
| బియ్యము దొడ్డువి మొ॥ | | ౧౩౪-౧౩౬౪ |
| , సావకారాంలు క్రొత్తవి | | , ౧౪-౧౪౪ |
| , డిటో పాతవి | | , ౧౬-౫-౧౭ |
| క్రిచి సాంబారులు క్రొత్తవి | | ౧౪౫-౧౫ |
| రామ సాగరాలు క్రొత్తవి | | , ౧౪౧-౧౪౪ |
| , ఒచోడీలు మొదలు | | ౨౬-౩౨ |
| కందులు | పెద్దవి | ౧౦-౧౦౫ |
| కందిపప్పు | పెద్దది | ౧౪౫-౧౫ |
| పచ్చపెసలు | | ,, ౧౦౪-౧౦౫ |
| పెసరపప్పు | | ,, ౧౪౪-౧౫ |
| నల్లపెసలు | | ౭౫-౯౧ |
| మినుములు | | ౭౪-౯ |
| మినప పప్పు | | , ౧౪౪-౧౫౫ |



## జాగ్రత్త!!! జేరముపలని మోసము, చౌకబారు సులోచనములు



45 వ సంవత్సరమున చక్కని దూరదృష్టి గలిగి యున్నప్పుడు పుస్తకమును పూర్వముకంటె ఎక్కువ దూరమున నుంచుకొని చక్కగా చదువుటకై ఎక్కువ వెలుతురు నుగోరును ఇయ్యవి వారికి చత్వారము వచ్చుచున్నదనియు, మరి కళ్ళద్దముల వేసుకొనవలయు ననియు గుర్తుని గమనించవలయును కళ్లు మంటుట, నీళ్లు కారుట, దురద, వెలుతురు సహించలేకుండుట, తలనొప్పి, తలదిమ్ము, మసకలు, కళ్లెదుట చుట్టు తెరలు మొదలగు చిహ్నములు ఎవ్వియు లేకున్నచో వారు చదువునప్పుడు మాత్రము సులోచనములు నుపయోగించవలయును

**సులోచనముల పద్ధతి** - ప్రతి యద్దమును కంటి యొక్క ప్రధమ "ఫోకల్ ప్లేస్" యందు అనగా నల్ల గ్రుడ్డునకు 1 ౩4 మీ మ దూరమున నుండవలయును

చట్రముయొక్క కళ్ళెము ముక్కు దూలమునకు తగినది నుండవలయును, మఱియు నయ్యది ముక్కు నొత్తుటగాని నలుకుటగాని, చర్మమును నల్లబరచుటగాని చేయరాదు కనురెప్ప వెండ్రుకల తుదినుండి అద్దమునకు 1/50 అంగుళము దాటక యుండవలెను, అద్దములయొక్క మధ్యభాగము నల్లగ్రుడ్డునకు 4 మొదలు ౫ మి మీ క్రిందగా నుండునట్లును నెటను అమర్పబడియుండవలెను

అద్దములు జనానులో సానపెట్టబడి చవుకబారుదిగా నుండరాదు ఏలయన "గ్లాకోమ" యను మొండిరోగమును, కంటిలో పువ్వు మొదలగునవి కలుగజేయును ఫోటో యద్దము - భూతయద్దములవలె "పిన్స్‌వాలిష్" చేయబడి యుండవలెను మేలు రకపు అద్దములు క్రమముగా మోటుగాను, మాధ్యమికము గను, పిదప సున్నితముగను సాన పెట్టబడిన పిదప "సాఫు" చేయబడును కాని చౌకబారు యద్దములు తయారు చేయుటయందు శ్రమలేకుండుటకై మోటుగా సానపెట్టబడి వెంటనే మాధ్యమిక సున్నితపు దశలను దాటవేయుచు "సాఫు" చేయబడుచున్నవి అట్టియద్దముల పైభాగము భూతయద్దముచే పరిక్షించబడిన నిమ్నోన్నత స్థానముల కనిపెట్టవచ్చును ఇవి సృష్టిని చక్కగా నాటనీయక చూపునకెక్కువ శ్రమకలుగజేయును

చవకబారు యద్దములు "ఫెల్టు" చే "సాఫు" చేయబడునుగాని "పిచ్" చే చేయబడవు అట్టివానిద్వారా దృష్టి చెదరి అంచులయందసౌఖ్యము కలుగును

నేత్రవ్యాధులలో "ఫర్మా"యించబడి ఉత్కృష్టతగుసులోచనముల నమ్మువారిచే సమర్పబడిన సులోచనములు నేత్రమనోబలముల వృద్ధిపరచుచు నేత్రవ్యాధులందరికి రాకయుండ కాపాడును

మానవ నేత్రద్వయము "18 నరెంపరల యుల్ జ" వలె రెండింటి సహకారముచే పనిచేయు 18 కండరములు కలిగియున్నది కనుక యద్దములు మేలు రకముగా నుండుటయు, అవి నేత్రముల మెరుపుల నుండవలసిన తావునందు అనగా "ఆప్టిక్ సెంటర్" మిక్కిలి ఎత్తుగాగాని మిక్కిలి క్రిందుగాగాని నుండుటయు, కనుపాపము పడకుండుటయు, రెప్పవెంట్రుకలకు బాధకలుగునట్లుగాని లేక వాటిని తగులునట్లు పరిమితముగాగాని కుండుటయు—"తరిబీయతు" పొందినవారిచే సమర్పబడగల చట్రము ప్రత్యేకమైన తయారుకాబడియుండుటయు గమనింపవలసిన సంగతులు

నాద్యాత్మవైనదే ఎక్కువ బరువు యిచ్చినందున, స్టాంపుమతలకు చీకటివాటు సులోచన వర్తకులయొద్ద కొనబడు సులోచనములు నేత్రములను నిరసనపరచును అనగా మూలుగు, నరములు వణుకు స్వాభావిక ధారణ బాధకలచే కంటియందు పువ్వులు "గ్లాకోమ" మొదలగునవి సంభవించును

# ఆంధ్రులకు తగినవ్యాయామముల నిర్ణయించుటకు కమిటీ

## దక్షిణాంధ్రులు—మైసూరాంధ్రులు

### విచారణసంఘములు నియమింపబడుట

ఆంధ్ర మహాసభా స్థాయి సంఘ సమావేశము నిన్న "మద్రాసు ఆంధ్ర మహాసభా భవనము"లో శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగినది, ఈ సమావేశ మత్యంత ప్రాముఖ్యమైనది. ఏలనన ౯౦౬ లక్షల దక్షిణాంధ్రులయొక్కయు ౧౦౫ లక్షల మైసూరు రాష్ట్రాంధ్రుల యొక్కయు స్థితిగతులను విచారించు ఏర్పాటు జరిగినదికదా. అచట చేసిన తీర్మానము లన్నియు గణనీయములే.

మొదటి తీర్మానము దక్షిణాంధ్ర విచారణ సంఘమును నియమించుట. అది యీక్రింది సభ్యులతోకూడినది:—౧. రావుబహద్దర్ సి. వి. కృష్ణస్వామి అయ్యరు [నాయకులు] మైలాపూరు-మద్రాసు ౨. సి. ఎస్. సుబ్రహ్మణ్యం పంతులు [పూర్వపు భారత శాసన సభ్యులు] ౩. వి. రామదాసు పంతులు గారు మాయవరము-మదరాసు ౪. ఎ. కాళేశ్వరరావు పంతులుగారు-బెజవాడ ౫. గద్దె రంగయ్య నాయుడుగారు-మదరాసు. ౬. కస్తూరి లక్ష్మీనరసింహారావుగారు, బి.ఏ.బి.ఎల్., మద్రాసు ౭. శ్రీమతి యామినీపూర్ణతిలకమ్మగారు-భారతకన్యా విద్యాలయం-తాంబ్రమం-మద్రాసు. ౮. బెజవాడ గోపాలరెడ్డిగారు-బుచ్చిరెడ్డిపాలెం ౯. సాధువరదరాజం పంతులుగారు నెల్లూరు జిల్లా [౧౬ చంద్రభానువీధి. కోమలేశ్వరంపేట మదరాసు]

౧. భూపతిరాజు శీతారామరాజుగారు [నాయకులు] భీమవరం-పూర్వపు భారతశాసనసభ్యులు-మద్రాసు; ౨. పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరీగారు, ఎం. ఎల్ సి. గుంటూరు; ౪. కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు, బి.ఎ.బి.ఎల్. సంపాదకులు "త్రివేణి" మద్రాసు; ౫. కొప్పరపు వెంకటసుబ్బయ్య చెట్టిగారు జేంకరు. ప్రొద్దుటూరు; ౬. పప్పూరి రామాచార్యులుగారు సంపాదకులు "శ్రీసాధన పత్రిక" అనంతపురము, ౭. హట్టి శంకరరావు పంతులుగారు, బి.ఎ. ధర్మవరము. ౮. కె. చంగలరాయరెడ్డిగారు, బి.ఎ.బి.ఎల్, శాసనసభ్యులు, కోలారుజిల్లాబోర్డు అధ్యక్షులు, కోలారు; ౯. పామిడి సుబ్బరామ చెట్టిగారు, శాసనసభ్యులు, బెంగుళూరునగరము.

"ఆంధ్రదేశమందంతటను దేశీయ వ్యాయామాభివృద్ధికి తగు కార్యక్రమము తయారుచేసి రిపోర్టుచేయుటకుగాను యీదిగువ సంఘమును నియమించడమైనది"

౧. డాక్టరు అచంటలక్ష్మీపతిగారు, [అధ్యక్షులు] మద్రాసు; ౨. ప్రొఫెసర్ కోడి రామమూర్తి నాయుడుగారు, విజయనగరము; ౩. బులుసు రామజోగారావుగారు, మద్రాసు: ౪. భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారు, బాపట్ల; ౫. పయ్యపరాజు వెంకటగోపాలకృష్ణం రాజుగారు లంకలకోడేరు పశ్చిమ గోదావరిజిల్లా; ౬. కె. సంపత్కుమార్ గారు, గుంటూరు; ౭. రోళ్ల శ్రీరామమూర్తి నాయుడుగారు కాకినాడ ౮. వి. ఎల్ శాస్త్రీగారు బెజవాడ ౯. వాడపల్లి నరహరిరావుగారు పోతార్లంక వెల్లటూరుపోష్టు గుంటూరుజిల్లా

ఇతరతీర్మానములలో నొకటి, మధ్యపరగణాలయందు చాందాజిల్లాలోని శుద్ధ తెలుగు ప్రాంతమైన శిరివంచతాలూకాను తూర్పు గోదావరిజిల్లాలో కలుపుటయు, మరొకటి రాజమండ్రి-భద్రాచలం-శిరివంచ-చాందా యినుపదారిని త్వరలో ప్రారంభింపుమని రైల్వేబోర్డువారినికోరుటయు, యింకొకటి విశాఖపట్నం మెడికల్ కాలేజి. అభివృద్ధికిగాను గవర్నమెంటువారిచ్చ సంకల్పించిన ౧౬ లక్షల విరాళమునకు ఆర్థికసంఘమువారి అభ్యంతరమును లక్ష్యపెట్టక నివ్వవలెననియు నిర్ణయించిరి.

మైసూరు దక్షిణాంధ్ర సంఘములు ఆయా ప్రాంతముల ఒక్కరొక్కచోట ౧౫ కేంద్రములను వీక్షించెదరట. ప్రతికేంద్రములోను అచటి ఆంధ్రప్రముఖులతో ఇష్టాగోష్ఠి సభలు (Informal Conferences), బహిరంగ సభలు జరుగును. సంఘమువారు కేంద్రస్థలముజేరగనే చక్కటి సన్మానము జరుగగలదు. అఖరున బెంగుళూరులో మైసూరు దివానుగారితోను విద్యాశాఖాధికారితోను చెన్నపురిలో విద్యామంత్రితోను, విద్యాశాఖాధికారితోను సంప్రదించి [Interview] మైసూరుజిల్లాలలోనుగల తెలుగువారి భాషాభివృద్ధికై సౌకర్యములు చేయుమని నివేదించెదరు.

రాజమండ్రి-చాందా యినుపదారి మిక్కిలి అవశ్యకమైనది. అది కార్యదర్శి శ్రీరామనరసింహంగారి స్వతంత్రప్రతిపాదన. రాజమండ్రి శిరివంచప్రాజెక్టు యిదివరకే ఆలోచింపబడెను. కానియిది కేవలము రైల్వేనిర్మాణము కొరకు మాత్రమే యుద్దేశింపబడలేదు. ఈరైల్వే రెండదుగులన్నర చిన్నబాటి. ఈప్రతిపాదనవలనకలిగెడుమేళ్లివి-౧రాజమండ్రినుండి భద్రాద్రి, శిరివంచ. చాందాపురములద్వారా సరాసరిజబ్బలపురమువరకు రహదారిఏర్పడుట ౨ జయపురంబస్తరు సంస్థాన అరణ్యభాగము ౨౫ వేల చ|| మైళ్లవిస్తీర్ణమును నిర్మాల్యపాయలైన ఉత్తర సర్కారు తెలుగువారు వలసవెళ్లుట కవకాశముకలుగుట ౩ ఆప్రాంతములోని వనఖనిజసంపద సులభముగ ఉపయోగమునకువచ్చుట. ఈవిషయమై శ్రీరామనృసింహంగారు రాజమండ్రిలో సభచేసి విపులముగ బోధించి ఆరైల్వేను సంపాదించుటకు సమర్థులుగల ఒక కమిటిని ఏర్పాటు చేయించెదరట.

—

## భారతదేశ స్వపరిపాలనపు హక్కుకై జాతిసమితి సాయముకోరుట

ఫిబ్రవరినెలలో జరుగనున్న భారత శాసనసభ [అసెంబ్లీ] సమావేశములో సభ్యులపక్షమున తీర్మానములను ప్రతిపాదించుటకు నోటీసులీయబడియున్నవి.

అందొకటి చాల చిత్రముగనున్నది. అది ౧౯౩౫ సం||పు యిండియా రాజ్యాంగ శాసనము భారతదేశప్రజలకు యెంత మాత్రముగాని అమోదకరము కాజాలదనియు, అందుచే దేశములో తీవ్రముగు అసంతృప్తి యేర్పడినదనియు ఈఅసంతృప్తినివారణకై జాతిసమితివారు యీవిషయమున శ్రద్ధవహించి భారత దేశమునకు స్వపరిపాలన మొసగునట్లు చేయుటకు తగినచర్యను గవర్నర్-జనరల్-ఇన్-కౌన్సిల్ గారు వెంటనే గైకొనవలెననియు-ఆ తీర్మానము ప్రస్తావన చేయుచున్నది.

—

## ఆయుర్వేద ప్రచారసభలు

౧౯౩౭ జనవరి ౯, ౧౦, ౧౧ తేదీలలో మచిలీపట్టణములో శ్రీకోదండరామ మైసూరు భవనమందు [౧] అఖిలభారత అనువంశిక ఆయుర్వేదవైద్య తృతీయ మహాజనసభయు, [౨] ఆంధ్రరాష్ట్ర అనువంశిక ఆయుర్వేద వైద్య ప్రథమ మహాజనసభయు. [౩] ఆంధ్రరాష్ట్ర అనువంశిక ఆయుర్వేద వైద్య ఔషధశాలాధికారుల ప్రథమ మహాజనసభయు జరిగెను.

మొదటిదానికి డాక్టర్ యం. ఆర్. స్వామిగారు అధ్యక్షులు. రెండవదానికి అగ్నిహోత్రం విజయసారథిగారు అధ్యక్షులు, మూడవదానికి డాక్టర్ గండికోట శ్రీనివాసరావు పంతులుగారు అధ్యక్షులు. మూటికిని మల్లిపాటి హనుమంతరావుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులు.

౯వ తేది ఉదయం ౭½ గంటకు ధన్వంతరి పూజయు, ౮½ గం||లకు ధన్వంతరిపతాకోత్సవముతో సభాధ్యక్షుల ఊరేగింపును, ౯½ గంటలకు ధన్వంతరి పతాకారోహణ, ప్రతిష్ఠాపనమును జరిగెను. మధ్యాహ్నం ౧ గంటకు మొదటిమహాసభ ప్రారంభమయ్యెను. ప్రార్థనానంతరము స్వాగతోపన్యాసమున్ను, చక్రవర్తుల నరసింహాచార్యులగారి ప్రారంభోపన్యాసమున్ను, అధ్యక్షుల ప్రారంభోపన్యాసమున్ను, కార్యదర్శినివేదిక సమర్పణమున్ను క్రమముగాజరిగెను. అంతట విషయ నిర్ణయసమితి యున్నగు ఉపసమితుల యెన్నికల తర్వాత తీర్మానములగూర్చి ఆలోచనలు జరిగెను. సాయంకాలము ౫ గం||లకు ఫోటోలు తీయించుకొనబడినవి.

సాయంకాలము ౫½ గం||లకు కృష్ణాజిల్లా జడ్జియగు వి. వి. సుబ్బారావు, బి.ఏ.,బి.ఎల్. గారి అధ్యక్షతన ఔషధాదిప్రదర్శనము జరిగెను. ఆ అధ్యక్షుల ప్రారంభోపన్యాసము, ప్రదర్శనమును బహిరంగపరచుటయు, ప్రదర్శన సమితిసభ్యుల నెన్నుకొనుటయు అచటి అంశములు.

౧౦వ తేది ఉదయం ౭½ గం||లకు మహాసభలో తీర్మానములనర్పించి అంగీకరించబడిన తర్వాత అధ్యక్షుల అంత్యోపన్యాసముతోను, కృతజ్ఞతలతోను మొదటి మహాసభ ముగిసెను.

మధ్యాహ్నము ౧ గంటనుండి రెండవ మహాసభ ప్రార్థనతో ప్రారంభమయ్యెను. సభా ప్రారంభకుని యొక్కయు అధ్యక్షుని యొక్కయు ఉపన్యాసముల తర్వాత ఆంధ్రరాష్ట్ర అనువంశిక ఆయుర్వేద వైద్యమండలిక సభ్యులెన్నుకొనబడిరి. పిమ్మట విషయనిర్ణయాది ఉపసంఘము లెన్నుకొనబడుటయు, తీర్మానముల చర్చయు జరిగినపిమ్మట అధ్యక్షుల అంత్యోపన్యాసముతో రెండవసభ ముగిసెను.

సాయంత్రము ౫ గం||లకు ప్రదర్శనసమితివారు ప్రదర్శనద్రవ్యముల పరిశీలించి ఉత్తమవస్తువులకు బహుమతులిచ్చు విషయములో సలహాలనొసగిరి.

౧౧వ తేది ఉదయం ౮ గం||లనుండి మూడవసభ ప్రారంభమయ్యెను. ప్రార్థనయు, సభా ప్రారంభకోపన్యాసమున్ను అధ్యక్షోపన్యాసమున్ను జరిగినతర్వాత మరల మధ్యాహ్నం ౨ గం||లనుండి విషయ నిర్ణయసభాలోచనలు జరిగెను. పిమ్మట తీర్మానములు కొన్ని మహాసభలో ఆమోదించబడిన తర్వాత సందిగ్ధమగాలికల నిర్ణయము, అనుభూతయోగములు చర్చయుజరిగెను. అధ్యక్షుని అంత్యోపన్యాసముతో సభ ముగిసెను.

సాయంకాలము ౫ గంటలకు కృష్ణాజిల్లా కలెక్టరుగారి సతీమణిచే ప్రదర్శకులకు బహుమతులు పంచిపెట్టబడెను.

మొదటిసభలో డాక్టర్ అగ్గర్ గారుపన్యసించుచు [౧] ఆయుర్వేదవైద్యులకు పొందట వికమత్యము అవసరమనియు, [౨] ముందంజ వేయుటకు నేకాని వెనుకంజతగదనియు, [౩] వైద్యులందరు నవీనపద్ధతి ప్రకారము తర్ఫీయతు పొందవలెననియు, [౪] హైద్రాబాదులో ప్రతిమాసము జరుపబడు అనువంశికాయుర్వేద సమితికూటములు మంచివృద్ధిదశలో నున్నవనియు, [౫] సెంట్రల్ బోర్డ్ ఆఫ్ యిండియన్ మెడిసన్ [మద్రాస్] వారు నిర్ణయించిన కోర్సులో ఏ, బి, క్లాసుల అవసరమంతగ లేకున్నను రిజిస్ట్రేషను ప్రతివారికిని అవసరమనియు, [౬] అనువంశిక ఆయుర్వేదవైద్యులకును పరీక్షజరిపి ఏ, బి, క్లాసులవారిగా సన్నదులిచ్చుట యుక్తమనియు చెప్పిరి.

—

## వైస్రాయి విలింగ్డనుకు వీడ్కోలుపు సన్మానమును గూర్చి ఘోరమైన చర్చ

తుదకు బొంబాయి కార్పొరేషను అంగీకరించుట

౧౯౩౬ ఏప్రిలు నెలలో యిపుడు మన భారతదేశపు వైస్రాయిగానున్న విలింగ్డనుగారి ఉద్యోగకాలపు గడువు అఖరగును. అంతటవా రు యీదేశమునుండి సెలవుగైకొని పోయెద రు. ఆసందర్భములో వారికి అఖరుసన్మానము నీయవలెనని బొంబాయి కార్పొరేషనుసభలో జనవరి ౧౫వ తేది ౨౬ ప్రతిపాదన చేయబడె ను. కార్పొరేషనులోనున్న కాంగ్రెసు సభ్యు లు వెలింగ్డనుగారు సన్మానమునకు అర్హులైన యెట్టి కార్యములనుగాని చేసియుండలేదని యు, అంతటితోపోక సన్మానము పొందుటకు తగనికార్యముల ననేకములను చేసిరనియు,అం దుచే విలింగ్డనుగారిని సన్మానించుట కేమాత్రము యిష్టముకాదనియు చెప్పిరి. ఈవి షయమై చర్చ కొంతఘాటుగా జరిగినపిమ్మట ౫౭ మంది సన్మానమునకు అనుకూలముగను ౧౬మంది ప్రతికూలముగను ఓటిచ్చిరి.

## వర్తకపు కంపెనీల ఖానూను సవరణ

చిరకాలమునుండియు భారతదేశపు వర్తక పు కంపెనీల ఖానూనులో సవరణ అవసరమ గుచున్నదని వివిధవర్తక ప్రముఖులును, వర్తకుల సంఘములును కోరియుండెను. దానిపై యిం డియా ప్రభుత్వమువారు అవసరమైనసంస్క రణలను శాసనబద్ధముల గావించుటకై ఒక చి త్తుశాసనము చేసినారు. అదిరేపు ఫిబ్రవరి రోజు యగు శాసనసభలో ప్రవేశపెట్టబడును. కాని యీలోగానే చిత్తుశాసనముపై వర్తక ప్రము ఖుల అభిప్రాయములను కనుగొని అవసరముల గు మార్పులను ముందుగానే చేసి ప్రవేశపెట్ట వలెనని వర్తకులుకోరగా వూర్వపు వాణిజ్య శా ఖామంత్రియగు సర్ జోసఫ్ భోర్ గారు అట్లె నని వాగ్దానమిచ్చియుండిరి. తిదనుసారము వ ర్తకుల అభిప్రాయము గైకొనుటకైయిండియా ప్రభుత్వపు లాయెంబరగు సర్. యన్. యన్. సర్కారు గారికిని కంపెనీల ప్రతినిధులగు ౫ గురికిని సంభాషణలు జనవరి ౧౬వ తేది ప్రా రంభమగును. (౧) అసోసియేటెడు చేంబరు, (౨) ఫెడరేషన్ చేంబరు, (౩) బొంబాయి మిల్లు యజమానులసంఘము. (౪) బొంబాయి షేర్ హోల్డర్ల సంఘము, (౫) బ్యాంకులు--- వీటిలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క ప్రతినిది పోల్గొనును

(౧) కంపెనీలకు నూటికిన్నివంతులు నగదు న్నగాని యిన్ కార్పొరేటు చేయరాదను ష రతుఉండవలెనా? (౨) మేనేజింగ్ ఏజన్సీలు నియమించబడవలెనా? (౩) డైరెక్టర్ల జిమ్మాలో ఏమేమి ఉంచవలెను (౪) బ్యాంకులకు నిలవధ నము ఎంతఉండవలెను, అవియెట్టి హామీలను కోరవలెను? (౫) లెక్కలనుంచుపద్ధతిలో ఎ ట్టిమార్పులుండవలెను?--ఇత్యాది విషయములు చర్చించబడును.

### మద్రాసు కాంగ్రెసు సోషలిస్టు పక్షము

ఈజనవరి ౧౩ వ తేదినాడు మద్రాసులో "న్యూవీజ్"పత్రికా కార్యాలయములో కొం దరు సోషలిస్టులు సమావేశమై "మద్రాసు కాంగ్రెసు సోషలిస్టు పక్షము"ను స్థాపించిరి. కే. సత్యనారాయణ, యం ఏ. జి. కృష్ణమూర్తి గార్లు కార్యదర్శులుగ నెన్నుకొనబడిరి, ఈసం ఘము ను అఖిలభారత సోషలిస్టు సంఘముతో చేర్చుటకు తీర్మానించబడెను.

## విమానముల నెక్కువ చేయు యత్నములు

క్రొత్త ఉద్యోగములు

ఇండియా ప్రభుత్వమువారు సివిల్ విమాన ములసంఖ్యను వృద్ధిచేయదలచి ఒకప్రణాళిక నేర్పరచుకొనిరి. దీనిననుసరించి యిపుడు విమా నాల యిన్స్పెక్టర్ల సంఖ్య హెచ్చించబడును. ఇంతవరకు ఒక చీఫు యిన్స్పెక్టరున్ను, యిరు గురు సహాయులునుఉండిరి. ఇకమీద ముగ్గురు యిన్స్పెక్టర్లును, ౫ గురు అవ్వల్ దర్జా మదద్ గార్ యిన్స్పెక్టర్లును నియోజించబడుదురు. ఈక్రొత్తగా చేర్చుకొనబడువారు బ్రిటను ప్ర భుత్వోద్యోగులనుండి వరించబడి కొద్ది కాల మువరకు ఉపయోగించుకొనబడుదురు. ఇండి యా ప్రభుత్వమువారిదివరకే తరిఫీతు పొందుట కై పంపించిన నల్గురువిద్యార్థులు త్వరలో రా గలరు ఇప్రుడు విమానముల చీఫు యిన్స్పెక్టరు గనున్న లేన్ గారు రాజీనామానిచ్చినారు.మా ర్చినెల అఖరులో పోగలరు. మరల అస్థానము లో క్రొత్తవారు నియోజించబడువంతవరకు యిపుడుండు సీనియర్ యిన్స్పెక్టరుగారు ఛార్జి పుచ్చుకొందురు. ఈసారి వేసంగిలో చీఫు యి న్స్పెక్టరుగారి కార్యాలయము శాశ్వతముగా ఢిల్లీలో నిర్మించబడును.

విమానమార్గములను వృద్ధిచేయు విషయము లో సామ్రాజ్య మంతటికి నవర్తించు విధాన మొకటి ౧౯౩౭ లో అమలుకువచ్చును. అవిధా నమునకు సంసిద్ధముగ నుండుటకు తగిన పూర్వ రంగకృత్యములన్నియు యీలోగా పూర్తిచే యబడును. విమానములు దిగుచోట రోషినీ వె దజల్లుపద్ధతి నవలంబించుటకై అగు ఖర్చులకు రేపు ఫిబ్రవరిలో జరుగనున్న అసెంబ్లీసభలో మంజూరి కోరబడునని తెలియుచున్నది.

### ఇండియన్ నేషనల్ ఏర్ వేస్ కంపెనీకి ఇండియా ప్రభుత్వపు సహాయము

ఇదివరలో యిండియన్ నేషనల్ ఏర్ వేస్ కంపెనీవారు భారతదేశములో విమానములు న డిపించువిషయములో యిండియా ప్రభుత్వము వారు వారికి యితరదేశీయ విమానకంపెనీలకు యిచ్చినంత మంచిబేరపు సౌకర్యము లొసగ నందున వారు నష్టపడుచున్నారట అ విషయ మై యిండియా ప్రభుత్వమువారి కిదివరలోనే మొఱపెట్టుకొనిరి. అవిషయమై ప్రభుత్వమువా రు ఆలోచించుచుండిరి. ఇపుడు యీ జనవరి నెల అఖరులోగా ప్రభుత్వము వారు ఏదోయొ కనిర్ణయమునకు రాగలరని అసోసియేటెడ్ ప్రెస్ వారికి తెలియుచున్నది

## ఆఫ్ఘనులకు జపానులో ఉచిత పారిశ్రామిక విద్య

అఫ్ఘనులకు జపాను ప్రభుత్వమువారు త మదేశములో ఉచితముగా పారిశ్రామిక విద్య నేర్పించగలమని చెప్పినట్లు తెలియుచున్నది. ఇదివరలో అఫ్ఘను ప్రభుత్వ విద్యాశాఖవారు తమదేశపు విద్యార్థులను ఉన్నతవిద్యకై పాశ్చా త్యదేశములకు పంపించువాడుకయుండెను. ప్ర స్తుతము ఈఆచారములో మార్పుగలిగినట్లు క నిపించుచున్నది. ఈసంవత్సరము అఫ్ఘనిస్థా నములోని కాబూలు కళాశాలలో పట్టభద్రు లైనవారు ఆరుగురు జపానుకు పారిశ్రామిక వి ద్యకై పంపబడిరి. ౧౦ మంది వైద్యవిద్యార్థులు మనదేశములో కలకత్తాలో లాబొరేటరీపని నే ర్చుకొనుటకై పంపబడిరి.

### వైస్రాయి క్వెట్టా భూకంప నిధి

జనవరి ౧౩వ తేదివాటికి పైనిధికి రూ౹౹ ౨౩౭౨-౧-౨ లు, వసూలయ్యెను.

## భారతదేశములో పత్రికల కష్టములు

వాటినినివారించుటకు శాసనసభల యసమర్థత

ప్రభుత్వవిధానము మారినగాని అవిపోవు

భూలాభాయి దేశాయిగారి యుపన్యాసము

బొంబాయి, జనవరి ౧౫.—

నేడు పత్రికాసంపాదకుల సంఘ యాజమా న్యమున "పత్రికలు—శాసనసభలు" అనువిషయ మైభారత శాసనసభలో కాంగ్రెస్ పార్టీనాయ



కుడగు భూలాభాయి దేశాయిగా రుపన్యసిం చిరి కే. నటరాజను గారు అధ్యక్షతవహిం చిరి. ప్రభుత్వవిధాన ముమారువరకు భారత దేశమునందలి పత్రిక లహక్కులలో నభి వృద్ధి కలుగజాలదని దేశాయిగారు ఘంటాపథముగాచెప్పిరి కోర్టుల లో సివిల్ దావాలు వేయునప్పుడు పత్రికలకును ప్రత్యేక వ్యక్తులకును యేమియుభేదము లేదు. ప్రత్యేకవ్యక్తులెట్లో పత్రికలును అట్లేయనిదేశా యిగారుచెప్పిరి. నిందలకు సంబంధించిన చట్టము లువ్యక్తులయెడలనెట్లో, పత్రికలయెడలనుఅట్లే వర్తించును కాని పోజ్దారీఖానూనులో వ్యక్తుల కును, పత్రికలకును కొంతభేదముకలదు. పత్రిక లశిక్షించుట కుద్దేశింపబడిన చట్టమున్ను, ఇం డియన్ పెనల్ కోర్టునందలి ౧౨౪-ఏ సెక్షను న్ను, వివిధసంఘముల వారికిని కలహములు పెట్టుటకు సంబంధించిన సెక్షనులు, యిటీవల చేయబడిన క్రిమినల్ లాఅమెండుమెంటు అక్టు లోని షరతులునై యున్నవి కొన్నిసందర్భము లలో ముద్రణాలయమును జప్తుచేయుటకు గూడ షరతులుచేయబడినవి. ప్రభుత్వమువారిని ప్రజలు ప్రతిఘటించు చున్నారు. కనుకమనదే శములో రాజద్రోహమునకు సంబంధించిన షరతు లింతవిరివిగా నుపయోగింప బడుచున్న దనిదేశాయిగారు చెప్పిరి. ప్రస్తుతప్రభుత్వమును మార్చుటకు ప్రజలుప్రయత్నించు చుండునంత కాలము ప్రభుత్వమువారు పత్రికల స్వాతం త్ర్యము తగ్గింపదలచుట తప్పను. ఎందువలన ననగా పత్రికలు ప్రజలకుబోధించు చున్నవి. ప్రభుత్వమువారిని ప్రతిఘటించుటలో పత్రికలు ప్రజలకు సాయపడుచున్నవి. రాజప్రతినిధికి విపరీతాధికారములు కలవుగనుక శాసనములు మార్చుటకు శాసనసభలు అసమర్థమై యున్నవి. ౧౨౪-ఏ సెక్షనునందలి షరతులు సంపూర్ణ ముగా మారువరకు నిజమైనయభివృద్ధి యేదియు కలుగజాలదు.

ప్రజలను సాంఘిక నియోజకవర్గములక్రింద విభజించుటవలన సాంఘికవైషమ్యములు నిట్లు తటస్థించెనని చెప్పి ప్రజలయాందోళనము వృద్ధి చెందినకొలది పత్రికలను నియమించుశాసనము లుహెచ్చుచుండెనని దేశాయిగారుచెప్పిరి. శాసనసభలద్వారా పత్రికలు తమస్థితినిఅభివృద్ధి చేసికొనదలచుట శుద్ధవెఱ్ఱియని దేశాయి గారు చెప్పుచు ఉపన్యాసమును ముగించిరి.

### ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ

ఇది ౨౫-౧-౧౯౩౬వ తేదినాడు ఆంధ్ర రాష్ట్ర రాజకీయసభతోపాటు జరుపుటకు యే ర్పాట్లు చేయబడుచున్నవి ఆహ్వానసంఘ మే ర్పడినది దానికి శ్రీమతులు వేదాంతం కమలా దేవి, వే పాపాయమ్మ గారలు కార్యదరి మల్లు

## తక్కువఖర్చుతో వివాహోపనయనాలు

అందుకై అలహాబాదులో ఒక దేవాలయ నిర్మాణము

అనవసరములగు వ్యయములులేకుండ పెం డ్లిండ్లను వడుగులను చేయించుటకు అలహాబాదు లో అడ్వకేటు లాలా గిరిధారీలాలుగారు కుంభ మేళఉత్సవము జరుగుప్రదేశమున నొకవిశాల మగుస్థలమును సంపాదించి అచటనొక దేవాల యమునుకట్టించిరి. రాగలకుంభవేళ ఉత్సవము లో ఎంతమంది వచ్చినను స్వాల్పంతవ్యయము తో ఉపనయములను చేయించుటకు సిద్ధముగా నున్నానని లాలగారు ప్రకటించిరి. అట్టిఆడం బరమును అనవసరవ్యయమును లేకుండవివా హోపనయనములను చేయించుటయే లాలుగారి ముఖ్యోద్దేశము.

### ఆంధ్రమహిళా గానసభ

దీని మూడవవార్షిక సమావేశము జనవరి ౨౫, ౨౬, ౨౭ తేదీలలో రాజమహేంద్ర వరములో జరుగును. జంత్ర, గాత్రములలోనే నియందుగాని పరిచయముగల ఆంధ్ర స్త్రీలెల్ల రు యిందు పాల్గొనవచ్చును.

### పురాతన తాళవృక్షములు కనబడుట

వార్ధాజిల్లాలోని నవగాన్ ప్రాంతములో అడవిశాఖాధికారి చరిత్రకాలమునకు పూర్వ ముండినట్లు నమ్మబడుచున్నట్టియు, తాళవృక్ష జాతికి జెందినట్టియు, అపూర్వమయినట్టియు, కొన్నివృక్షశిథిలములను కనుగొనెను. అవికన బడినచోట కొన్నిరకములగ ఖనిజములుగూడ దొరికినవి. అచ్చటిభూగర్భమునందు ఖనిజ సంపదనుగూర్చి చిక్కినవస్తువులు జాడలుజూప గలవని యూహింపబడుచున్నది. దొరికినవృక్ష శిథిలములు, ఖనిజజాలమును నాగపురములోని సెంట్రల్ మ్యూజియమునకు తేబడెను. అసెంట్ర ల్ మ్యూజియంయొక్క ప్రధానాధికారి "డె యిలీన్యూస్" పత్రికావిలేఖరితో నేడిట్లుతెలి పెను. "శిలలుకరిగి ప్రవహించుటచేత అతాళ జాతికిజెందిన వృక్షములు అప్రవాహపు టడుగు భాగమున జిక్కిపోయి యుండును. అశిథిల వృక్షములనుగూర్చి పరిశోధనలు జరుగుచున్నవి వానితోగూడ చిక్కిన ఖనిజములు కలకత్తా లోని భూగర్భశాస్త్ర సంబంధమైనట్టి సంఘ మునకు పంపబడెను. వానినిగూర్చి అచ్చటపరి శోధనలు జరుగగలవు."

## ప్రభుత్వమువారు హరిజనులను పాఠశాలలో కూర్చుండబెట్టుట

సవర్ణుల నిరాక్షేపము

కొన్నిమాసముల క్రిందట బొంబాయి రా ష్ట్రములోని కవితగ్రామలో హరిజనులనుపాఠ శాలకురానీయకుండ సనాతనసవర్ణులు అటంక పరచుటచే దేశమంతటనుకలిగిన కలవరము అం దరికిని తెలిసినదే. అకలవరములో మహారాష్ట్ర హరిజననాయకుడగు డాక్టర్ అంబేద్కరుగా రు హిందూమతమునే వదలుటకు చేసిన ప్రతిజ్ఞ శిలాక్షరమైనది. ఇపుడు చివరకు కవితలో మొ న్న జనవరి ౧౩వతేదినాడు నిమ్న జాతుల క్షే మార్థమై నేర్పరచబడిన అధికారి కొందరు పో లీసుల సహాయముతో కవితలో హరిజనులను పాఠశాలలో చేర్పించిరి సవర్ణుల బాలురు ఆ హరిజనులతోనే కలిసి కూర్చుండిరి, కానిసవ ర్ణులు యెట్టిఅల్లరిని చేయలేదు

మాచిన్నకథ

# మా భావకవిత్వం

— బాబూ భరద్వాజ

నేనూ, మాకిష్టిగాడూ మొదటినుంచీకూడా మెచ్చుకుంటూ చేత అదేమాకొని నాడంటేనాకు చెప్పలేనంత ప్రేమ. వాడుదారిత్యాదం నేన మసరించడం. ఎందుకు ఏమిటిఅనిఅడక్కండా నే ఖర్మంచాలక అడిగా నావాడి తొమ్మితో అట్లా నికిగురికావల్సిందే. ఇట్లాఉండగా మాచదువు బి.ఏ. తో భరతవాక్యంచెప్పారు. మా చదువు కిభరతవాక్యంకాని మాకోపిగ్గాని మాసిగరేట్ల కొండని కొనుసుమండీ. అట్లాగేబండినపుడు తూఅనంప్లాయిమెంటు ప్రాంసాల్యు చేయు దంప్రారంభించాము. మొదట్నుంచి పత్రికోపతి వ్యసనంనల్లమందు వ్యసనాన్ని మించిపోయింది. దానికోపెట్టమా దీనికోపెట్టమా, ఇట్లాంటివిషయ సంధిలో పేపర్లు రావడానికి పేపరుడిగంతాలకి మోగడానికి స్థానేశాడు. మాకిష్టిగాడు, జి. ఆర్. రామంనే చెప్పేవరకూ నెత్తిమీద కత్తివే యుంచకుం అన్నాడు.

మాడురోజులు తువరంలేకపోతే ఏకవింశ తివరకొలు ప్రత్యక్షమయ్యేవినాను. అట్లాగేనా మాకిష్టిగాడి భయంమూలాన్ని పెంటపాడు సంఘంల్లో చేరాను. కొనిఇంకొటి అందరూ “ఒరేరామూ, చెప్పావుకోకమింా ఎన్నో నెలే ఇటిఅని పేశాకోశం చేసేవాడు. ఇలాఉండగా ఓనాడుపొద్దున్నే ఉరుక్కుంటూ వచ్చాడు కిష్టిగాడు. వాడితోండరి మాశి ఊళ్లోకొంపలు గాని తగలడంలేదుగదా అని భయపడుతూ ప్రశ్నించబోతున్నా. “రామూలే! కష్టంఫలించే రోజొచ్చింది. నమో శెలోన్” అన్నాడు. కొత్తపెళ్లి కూతుర్లాబెంట పడ్డాను. మావాడు ఆవేశంతో “ఒరే బార్బర్ భావకవిత్వం ప్రా పుటెయ్య మైపట్ అణాసి ప్రజం”టన్నాడు.

పట్టంచుల ఖద్దరుపోంచె పెంగాలీలాల్చీ కళ్లకిస్పెక్ట్సు, చేతిలో బెత్తం, సంకనికాగితాలకట్ట మండగమనం వీట్లతో తయారైంది మాభావకవి వేషం. ఇంక కవిత్వానికీ మా బత్తాయితోట సంగం. కవిత్వంచెప్పడానికిముందు మావాడో దిన్న లెక్చరు సాగించాడు. ఒరే రామూ భయపడకు భావకవిత్వంఅంటే ఆవేశం తెచ్చుకొని ప్రకృతిలోలీనమై తదాస్వాదనచేసి ముక్తకంఠంతో ఎలిగెత్తి లోకానికి పాడడమే, చెప్పే పాదంఅన్నాడు నానోట్లో పచ్చివెలక్కాయ పడింది. అయినా పేరుకోసం సాహసించి చెప్పానోపాదం.

నేను: కూరుచుంటిని కప్పమీహాయి గాను
కిష్టి: పోవుచుండెను బాటను మనుజుడొకడు
నేను: పిల్చుచుండెను ప్రేయసి ప్రేమతోడ
కిష్టి: వేళ్కావిూరంగచూడుడీ ప్రకృతిచిత్రం

2 ప. అనితాంత గభీరత మోవీచికలనుండి నింగి పొంగిపొరలెడుతాగకొ పయిపిచూచి ఒడికిపోయెను కన్నిరీతిగాను నిండుజాబిల్లి నెవలె ప్రకృతియండి.

ఆయేల్లాళ్ల యాపడిక్కు— “ఒకనాటిస్వప్నం” అనే శీర్షికతో జంట కవులనామంతో మస్తుల మాటకడుతూ ఆవైంది మాపద్యప్రబంధ్యాయం మాసికోలు, సాంవత్సరికోలు, త్రైపక్షికోలు. పూర్భోమత్. అన్ని పత్రికలు రావడం ప్రారంభించాయి ఇట్లాఉండగా ఓరోజున ముపిలి శాస్త్రులుగారు ఒణుక్కుంటూవచ్చి “నాయినా ఇక్కడ కవితామోహానుణి కంటాన్ని నవ్యపద్య కుసుమాహారాలతో అలంకరింగిన స్వకిస్తలు న్నారా” అనిఅడిగాడు.

మావాడు ఖండవాసకరించుకుంటూ “మే మేఆనవయువకులం” అన్నాడు.

“బాబూమీరేనా, అమిధునం! ఈమధ్య మీపద్యాల్ని పత్రికల్లో చూశాను. అందులో యతా, ప్రాసా, అలంకారమా! ఇంటిపేరే దోను. ఇంట్లోఏదో అన్నట్లు గాఉంది. భావం నాకకూడా తలకొట్టుకున్నా తెలియలేదు. అసంపూర్తి పద్యాలు, అచుక్కలు, ఏమిటినాయ నాభావంల్లేంది కవిత్వంఉంటుందా?” అనిలె క్చరు సాగించాడు. నాగుండె జారిపోయింది మావాడిమొఖంకేశి మాశా, “నీవేతప్పనితఃపరం జరుగఅన్నట్లుగా మావాడు క్రొపుకంఠం సరి చేసుకుని “శాస్త్రీపరాన్ ఇట్లావినండి. ప్రాచీ నకవుల్లో అస్థలేదన్లేదు. భావంలేదన్లేదు. కొవి చారుచంద్రోపరీ వేదికలు, చంద్రోపాలంభన లు, మధనబాధలు, అంధకారవర్ణనలు పెట్టుకుని శతాంధన్యాయంగా పోయారు. వారిప్రపంచంలో మత్తేభకుంభస్తమలగు రాకమాలిక లేకాని ఇతరులకిస్థానంలేదు మాదృష్టిలో ఊరి యాబ తాటాకులగుడిసెలో మాసిచినిగినగుడ్డ కట్టు కున్న ప్రాకృత స్త్రీ అవాచమమూరి పెద్దకుఒకటే. యతిప్రాసలంటారా. మాభావోద్రేకాన్ని అరికట్టేనిషయాలన్ని విషపర్వాల్లా పరిహరిస్తీయాశే. మాకవిత్వంలో భావం తెలుసుకోవాలంటె భావకవిత్వశిరోజ నిక్షేపంచేసి భావనయ వాణ్తో భావాన్ని పరికిస్తే భాసరగోచరిస్తుంది. మజా కొ లానుకున్నా వేటి. జగీభావనని ముక్తగంఠంతో దబాయించాడు మాకిష్టిగాడు.

---



---

## జిల్లాల వార్తలు

౧౪ వ పేజి తరువాయి

### పోతుగల్లులో యువజనసంఘము

గ్రంథాలయ, భజనసమాజములు స్థాపించుట

యువసంవత్సర పుష్య బ॥ ౧ బుధవారము 3 గంటలకు సభజరిగి పోతుగల్లు [తా॥ సిరిసిల్ల] లో “పోతుగల్లు యువజనసంఘము” అనుపేర సంఘము స్థాపింపబడెను. స్థానిక నాయకులగు తన్నీరు వెంకటరామారావు, జగ్గారావు, వెంకటరావుగార్లు పోషకత్వము నంగీకరించిరి. తన్నీరు రాజేశ్వరరావు గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

సంఘమునకు అంగసంస్థగా భజనసమాజము స్థాపింపబడి మిగులఉత్సాహముతో పనిజరుగు చున్నది. సంఘపక్షమున గ్రంథాలయము నెల కొల్పుటకై విరాళములు ప్రోగుచేయబడు చున్నవి. ప్రస్తుతము గ్రామములోనున్న పుస్తకముల [నూటికిమించియుండును] ప్రోగుచేసి సంఘపక్షమున గ్రామస్థుల కందుబాటులో నుంచబడినవి. వివిధపత్రికలు తెప్పించి పత్రిక పఠనయందు గ్రామస్థులకు అభిరుచికలుగజేయు టలో మిగుల శ్రద్ధవహింప బడుచున్నది. ప్రస్తుతము గోలకొండ, వినోదిని, చిత్రగుప్త, ప్రజా వాణి(?) ఆంధ్ర పత్రికలువచ్చుచున్నవి.

ఈపత్రికలు తెప్పించి, ఒకసంవత్సరమువరకు ఉచితముగా సంఘమునకు ఇచ్చుటకై వాగ్దానము చేసిన సోదరులకు కృతజ్ఞతలు:—

ప్రప్రథమమున సైసంస్థల స్థాపింప ప్రోత్సహించియు, స్వయముగావచ్చి సైసంస్థల స్థాపన యందు పాల్గొని మాకెల్లనియమముల వివరీకరించుటేకాక భవిష్యత్తునకూడ సహాయ్యము చేయువాగ్దానము చేసినందులకు జె. తుక్కారావు బి.ఏ. గారికిని కృతజ్ఞతలు.

ఇట్లు
జి. చంద్రశేఖర్ రావు, కార్యదర్శి

---



# గ్రామ సమాచారములు

## తెలుగులో విద్య నేర్పుబడి

### జాబులు విద్యార్థులు పంచుచున్నారు

వన్నెపన్నె [illegible] తేను

[illegible] —

[illegible] గ్రామము [illegible] తెలుగులో [illegible] ప్రభుత్వము వారి విద్యాలయము లేదం [illegible] ప్రజలకెంతో [illegible] విద్యార్థుల మాతృభాష యగు తెలుగులో విద్యగరుపబడుచున్నది [illegible] ప్రభుత్వ పాఠశాల [illegible] ఎంతో కాలము [illegible] ప్రారంభింప బడుటలేదు. ఇక్కడ [illegible] గలదు. [illegible] అభ్యాసములోను [illegible] ఉత్తరములపంపుపని విద్యార్థులతో [illegible] చేసికొనుచున్నారు. అదిగాక అందుకై [illegible] లేదు.

[illegible] (మార్గబజారి) పన్నెండు [illegible] చేయబడును [illegible] జరుగటలేదు.

## మోటారుదెబ్బచే మరణము

[స్వకీయవిలేఖరి]
[illegible] ౧౦-౮-౪౪ —

[illegible] గారి తబాదిలా

[illegible] నుంచి [illegible] [illegible] తబాదిలా [illegible] [illegible] శ్రీ [illegible] [illegible]

మోటారుప్రమాదము

[illegible] శ్రీ [illegible] గారు [illegible] [illegible] [illegible] [illegible] మూయబడినది

స్థానికగ్రంథాలయము

[illegible] గ్రంథాలయము [illegible] స్థానికప్రముఖులు [illegible] [illegible] చేసెదరని [illegible] చున్నారు

[illegible] లో [illegible] గొడవలు

(విలేఖరి)

పైపేరులో ఆకేరులో [illegible] [illegible] ప్రారంభించి [illegible] [illegible] పెద్దలు [illegible] [illegible] [illegible] [illegible] న్యాయము [illegible] [illegible] ప్రసాదము [illegible] [illegible] ప్రారంభించిరి [illegible] పోలీసువారి [illegible] [illegible] [illegible] యుక్తమనితలచి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తీర్పు చెప్పిరి [illegible]

## ఆకాశరామన్న బెదరింపులు

### సంస్కర్తలకు హెచ్చరికలు

మాకు సంతకములేని ఈ క్రింది లేఖయొకటి ప్రకటనార్థమై రిజిస్టరు టపా ద్వారా వచ్చినది —

"వేములవాడాంధ్రుల ప్రార్థన

చతుర్థాంధ్ర మహాసభ [illegible] [illegible] [illegible] [illegible] శ్రీయుత [illegible] [illegible] హనుమంతరావుగారు వకీలు హైకోర్టు అధిపత్యమున బాల్యవివాహనిషేధనము, మరికొన్ని [illegible] తీర్మానించబడి ఈ తీర్మానమును ఆచరణలోనికి తెచ్చుటకై శ్రీనిజాం ప్రభువుగారి అజ్ఞను పొందుటకై నిశ్చయింపబడినది. ....

ఈ తీర్మానములు [illegible] సనాతన [illegible] [illegible] మునకును ధర్మశాస్త్రమునకున్ను విరుద్ధముగా నుండుటయేగాక నిజాంరాష్ట్రములోని హిందువులలో [illegible] కారణములై యున్నవి. దయామయులు అగు మన శ్రీనిజాంప్రభువుగారి [illegible] విజ్ఞాపన చేయుచు హిందూమతమునకు విరుద్ధమైన యీ తీర్మానములను [illegible] [illegible] హిందూమత విరుద్ధ ప్రయత్నములను ప్రచారము చేయ[illegible]ండుటకై తగు ఏర్పాటుల నిర్ణయించి హిందూ మతోద్ధారణము [illegible] యుండురని [illegible] చున్నాము

ఇట్లు
వేములవాడ ఆంధ్రులు"

రిజిస్టరు కవరుపై "ప్రతాప్ లక్ష్మీరాం ద్వారా వేములవాడ హిందువులు" అని పంపిన వారి పేరు [illegible] నది

## పూర్వవ్యాపారము తగ్గుట

ఒకప్పుడు మంజిలేగాంపు [illegible], [illegible] వ్యాపారములకు ప్రసిద్ధికెక్కియుండెను. కాని ఇప్పుడు రైల్వేస్టేషనునుండి రాజమార్గము లేనందునను స్థానికుల ఆర్థికదుస్థితివల్లను వ్యాపారము తగ్గినది. [illegible] గారి ప్రయత్నముపై [illegible] జరుగుచున్నది. ఈ సంవత్సరము కొన్ని రాజమార్గములు, కాలువలు నిర్మించుటకు మంజూరి [illegible] నది.

## మెకంజీగారికి విద్యార్థులకృతజ్ఞత

ఉస్మానియా [illegible] విద్యార్థులు [illegible] వారికి ఉస్మానియావిద్యాపీఠపరీక్షల [illegible] తెలిసినది. అంత, [illegible] పూర్వకకృతజ్ఞతను [illegible] మెకంజీగారికి తెలిపి [illegible] నిరి.



## ఉస్మానాబాదలో బిచ్చగాండ్ర బాధలను తొలగించుట

అవ్వల్ తాలూక్దారుగారి ప్రయత్నఫలము

వీధులలో బిచ్చమెత్తుచు, దుకాణములపై తమహక్కును చలాయించి మొండిపడి పీడించు బిచ్చగాండ్ర బాధను అవ్వలు తాలూక్దారుగారు తొలగించిరి. నదిఘాటల మరమ్మతు జరుగుచున్నది. ఏడు సిమెంటు కక్కసులు నిర్మింపబడుటకును, సఫాయి ఇంస్పెక్టరును ఆశాఖ ఉద్యోగులను హెచ్చించుటకును యేర్పాటైనది. సహకార పద్ధతిపై జిల్లాకచేరీలో కిరాణపు దుకాణము పెట్టబడినది. బజారులో నిర్ధరలకన్న చౌకగా సామానులు అమ్మబడుచున్నవి.

స్థానిక మహమ్మదీయులు ఒకవర్తక సంఘమేర్పరచుకొని, ఒక దుకాణమును పెట్టిరి. కాని వర్తకమిప్పుడు ఇలచేతులలో లేనందున అభివృద్ధిలో లేదు. ఇచట బ్యాంకుకూడా కలదు. అందు సాహుకార్లకన్న తక్కువవడ్డిపై అప్పులివ్వబడును. మార్కెటులు కట్టబడుచున్నవి. ప్లేగు తక్కువగానున్నది.

సర్కారువారు ప్లేగుక్యాంపులు త్వరగా నిర్మించుచున్నారు. క్లాసుటవరు నిర్మాణము సంతోషప్రదము.

ప్రభువుగారు అచటికి రానున్నారను వదంతి కలదు.

౧ ఇస్ఫందారునుండి మెట్రిక్ సెలక్షన్ పరీక్షలు జరుగుచున్నవి. కొందరు ఉపాధ్యాయులు స్వమతస్థులకు ప్రశ్నాపత్రములు చూపించుచున్నట్లు వదంతి కలదు. పాఠశాల వసతిగృహము లో ముఖ్యముగా రాత్రులందు పిల్లలెక్కువమందియుండుటలేదు.

అ. న్యూ.

## ఆరోగ్య రక్షణములో సహకారపద్ధతి.

మన దేశములో అనేకులు బీదలు, విడివిడిగా వారి ఆర్థికబలము చాలమిచే, అవసరమైనపుడు వైద్యసహాయము లభించక, ఆరోగ్యరక్షణావసరములను సంపాదించు కొనలేక రోగములకు బలియగుచున్నారు. వీరందరును యుగోస్లెవియాలో ఆరోగ్య రక్షణలో యిటీవలనే ప్రవేశపెట్టబడిన సహకారపద్ధతిని గూర్చి తెలిసికొనుటకు కుతూహలులై యుండగలరు. అక్కడ వలపద్ధతిన చాలలాభము కలిగినదని తెలియుచున్నది. యిండ్ల నిర్మాణములోను, యితర పరిస్థితులలోను ఆరోగ్యాను కూలతయిపుడు పూర్వముకంటె వృద్ధిజెందినదట వ్యక్తుల ఆరోగ్యమె గాక సముదాయారోగ్యము కూడచాల తృప్తికరముగా నున్నదట.

అసహకారపద్ధతి యేమనగా సహకార సంఘములో చేరుప్రతివారును ౨౦ దైనార్లు (౩ షిలింగుల ౬ పెన్నీలు — దాదాపు ౨౺ రూపాయి) తనవాలివాటా చెల్లించవలెను. కాని యిదినగదు రొక్కము గాక కమంటసమయములందు కళ్లములలో ధాన్యరూపముగ గ్రహించబడును. ఈ ప్రకారము వాటలవలన సమకూరు మొత్తమునుండి అసహకార సంఘసభ్యులకు కావలసిన వైద్యసలహాలు, వైద్యసౌకర్యములు, ఆరోగ్యరక్షణకును, రోగచికిత్సకును సంబంధించిన ఖర్చులకై అప్పులును తక్కువ రుసుములకును, తక్కువ వడ్డీలకును యివ్వబడును.

---



## హైద్రాబాదు డైరెక్టరీ-డైరీ ౧౯౩౬

రాజారావుగారిచే సంపాదింపబడినది. డెమ్మీసైజు ౨౮౦ పేజీలవిషయములు ౩౨౦ పేజీల డైరీయుకలదు. డెమ్మీ పెద్దసైజు వెల ౨ రూపాయిలు మాత్రమే గోలకొండపత్రికా కార్యాలయములో దొరకును

ఈడైరెక్టరీలో ఇంగ్లీషులో హైద్రాబాదు రాష్ట్రమునకు సంబంధించిన ప్రతివిషయము వ్రాయబడినది మొదటి ౨౮౦ పుటలలో రాష్ట్రవిభజనము, తాలూకాలు, ముఖ్యస్థలములు, రాజ్యాంగపద్ధతి, రాష్ట్రచరిత్ర, చారిత్రిక స్థలములు, రోడ్లవివరములు, రాష్ట్రములోని గొప్పవారిసంక్షిప్త జీవితములు, వకీళ్లు, వర్తకులపట్టీలు, సచిత్రముగా వియ్యబడినవి. రాజ్యపటముకూడ కలదు. మరియు ౩౨౦ పేజీలు డైరీకైఏర్పాటు చేయబడినవి. క్యాలికో బైండు. ఈప్రకారము చూచిన ౨ రూ. వెలచాలచౌకయేయని మా యభిప్రాయము.

కొలదిప్రతులే యుండుటచేత అభిలాషులు వెంటనే తెప్పించికొని బి రాజారావు [సంపాదకులు] గారిని ప్రోత్సహింతురని తలచుచున్నాము.

## రాజ రాజ నరేంద్రాంధ్ర గ్రంథాలయము

హనుమకొండ రాజరాజ నరేంద్రగ్రంథాలయ కార్యదర్శిగారు సదరుగ్రంథాలయమునకు కవిత్రయభారతము ౭ సంపుటములను, పోతనభాగవతము మూడుసంపుటములను, భాస్కరరామాయణమును, త్యాగరాజ మొదలియారు కృతములగు కొన్ని అముద్రితగ్రంథములను ధర్మముగా నొసగిన డాక్టరు నమశ్శివాయగారికి కృతజ్ఞత దెల్పుచున్నారు.

* * * *

ఓ జెయు సదరు గ్రంథాలయ పాలకసంఘసభ్యుడగు వె. రామమోహన్ రావుగారు వరంగల్లు అమెచ్యూరు నాటకసంఘమువారు జనవరి ౨౮ తేది "విచిత్రవివాహము" ౨౯ తేది "చంద్రరేఖ" ను (రెండు నాటకములను శేషాద్రిరమణకవికృతములే) వరంగల్లులో ప్రదర్శించిరనియు యిదివరలో యిదేసమాజమువారు ప్రదర్శించిన నాటకమువలన వచ్చినఆదాయమునుకూడ చేర్చి అందుండి ఖర్చులపోగా సుమారు రూ ౨౦౦ లు సదరు గ్రంథాలయమునకే యివ్వవచ్చునని ఆశించుచు, నాటకప్రదర్శన విజయకారకులకందరికి కృతజ్ఞతల దెల్పుచున్నారు.

ఆంధ్రులకు

౫౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము గోలకొండ పత్రికా పోషణము.

# గోలకొండపత్రిక

# GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizams Dominions.

వర్తకులకు

నిజాం రాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో వ్యాపారాభివృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Monday 20—1—1936 | No. 70

## వ్యవసాయప్రదర్శనము - సిరిసిల్ల

### క్రొత్తక్రొత్తపనిముట్లు — సౌకర్యములు

సిరిసిల్లలో జరిగిన చతుర్థాంధ్రమహాసభా సందర్భమున వ్యవసాయ ప్రదర్శనముగూడ జరిపించుటలో ఆహ్వానసంఘమువారు మంచిపని చేసియున్నారు. గొప్ప రైతుజనులకు కరీంనగరముజిల్లా— అందులో సిరిసిల్ల-ముఖ్యస్థానమైనప్పుడు, అట్టిప్రదేశముననే మహాసభ జరిగి రైతుజనుల యభివృద్ధికి ప్రయత్నములు జరిగినప్పుడు అక్కడనే ఈ వ్యవసాయ ప్రదర్శనము వరంగల్ వ్యవసాయ శాఖవారిచే జరిగించుట చాల మెచ్చుకోదగినది.

ప్రదర్శకులు శ్రీయుత డి. వి. సుబ్బారావుగారు ప్రభుత్వోద్యోగులయ్యును, చక్కనిశాంతస్వభావముతో అన్నివేళలయందును ప్రదర్శనశాలయొద్దనేయుండి, చూడవచ్చు రైతుజనులెంత ప్రశ్నలతో విసిగించినను, ఉదారభావముతో, సరళవాక్యములతో అన్నివిషయములను చక్కగా బోధించి పంపుచుండిరి. మహాసభామంటపమునకు సుమారు నూరుగజములదూరమున తమ ప్రదర్శనశాలను నిర్మించుకొని అందరి అందికపొందికలలోనుండి మహాసభకు వచ్చిన ప్రేక్షకుల దృష్టి నాకర్షించిరి.

నేను ఆంధ్ర కేంద్రజనసంఘవిలేఖరిగా వారియొద్దకుబోయితిని. వారు నన్ను సగౌరవముగా ప్రదర్శనశాలయొద్దకు దీసికొనిపోయి యన్నిటిని చూపించుచు, నిట్లుసెలవిచ్చిరి "మేము ప్రదర్శనము ఐదుభాగములుగా నేర్పరచితిమి.—

౧ చెరకుపంట, ౨. పశువులమేత, ౩. పనిముట్లు, ౪. ప్రదర్శనములు, ౫. నీటిమోట. వీనిని ఒక్కొకదానినిగా మీకు చూపింతును. ఇది చెరకుగానుగ. దీనిఖరీదు ౨౦౦ రూ. [కంగాను]. ఇది చక్కగానాడుకొన్నచో ౨౦ నుండి ౩౦ సంవత్సరములవరకు ఉండును. వెనుకటి కొయ్యగానుగలు దీనివలె చాలకాలముండవు. అయినను దానివలన ఏ ౪౦ ప్రతిశతకమాత్రమే చెరకుపాలకమువచ్చి మిగతారసము గడలలోనిల్చి వ్యర్థమయిపోవును. కాని దీనివలన అట్లుగాక ౯౦ ప్రతిశతకము కంటె ఎక్కువరసమిచ్చి రైతులకు చాలమేలు కల్పించును పైగా ఈ యినపతొట్టిలో రసముపోసి కాచి బెల్లము చేయుదుము. వెనుకటిపద్ధతిలో చెరకు రసమునుండి బెల్లము తయారుచేయుటకు ఎన్నియో కట్టెలో కాల్చుచుండెడివారు. ఇప్పటి గానుగ పిడినపిప్పినే మంటచేయుటవల్ల వేరుగ కట్టెలవసరములేక, చెరకులో ఏపదార్థము నష్టముకాకుండ బెల్లముఉత్పత్తి చేయుటకుపయోగపడుచున్నది. ఇట్లుచేసి దినమునకు ౨౦మణుగుల బెల్లమును జేయగలుగుచున్నాము.

ఇది పశువుల మేతను పొట్టుచేయుయంత్రము

ఇది జొన్నచొప్ప- పచ్చిది, ఎండుదిగూడ పొట్టుపొట్టుగ చేయును. అందువల్ల మేత వేరుగ వేయుటకంటె పొట్టువేసినచో పశువులకు మేయుట సులభమై త్వరగా జీర్ణమగును. అందుచే బలకరము. మరియు ఈ పచ్చిచొప్పపొట్టును నేలలో గోతులుతీసి ఉప్పుకలిపి పాతిపెట్టినచో ౬ లేక ౭ మాసములు దానిపచ్చిదనము వీడక అట్లేయుండి ఎండకాలమందు గూడ పశువులకు పచ్చిచొప్పపొట్టును వేయుటకు వీలుకల్పించును. కావున రైతులు ఇట్టియంత్రములద్వారా పశువులమేతను పొట్టుచేసి వేసినచో పశువులవల్ల ఇప్పటికంటె ఎక్కువలాభము పొందగలరు.

పనిముట్లు

ఇవి ఇనపచేలు, కొయ్యనాగండ్ల ఇవిదున్నిన నేలను సమముగా చేయును. ఈ దంతె రూకత అయినను రైతులకు కలువుతీయుటలో సాయపడును. ఇది కోరలనాగలి. ఇది నల్లని చలకభూములను గట్టిభూములను సాగుచేయుట కుపయోగించును. ఇది వేహోరునాగలి. ఇది మధ్యరకపుభూముల సాగునకు పనికివచ్చును. విక్టరీ నాగలి ఇది. దీనితో ఎఱ్ఱభూములు జిగురుభూములు చెలకపంటలభూములు సాగుచేయవీలగును. ఇట్టి పనిముట్లన్నియు సర్కారువారు సరసమైనధరలలో రైతులకిచ్చుచున్నారు. మనదేశమున వ్యవసాయ మభివృద్ధికిరావలెనన్న యెడల రైతులు కేవలము పూర్వపద్ధతులతోనే తృప్తిపొందక ఈ నూతనపద్ధతులతో చేయుటకు సిద్ధపడవలయును.

ప్రదర్శనవస్తువులు

మేము ఇట్టి క్రొత్తక్రొత్త పద్ధతులమీద వ్యవసాయమును సాగించి పంటలుపండని భూములనుగూడ, ప్రత్యేకశ్రద్ధతో తయారుచేసిన ఎరువును వేసి క్రొత్తరకపు పంటలనుపండించి, అపంటగింజలను ఇట్టిప్రదర్శనములలోపెట్టి రైతులకుచూపి, వారిని మేము చేయునట్లుగనే చేయ ప్రోత్సహించుచున్నాము. కొన్నిరకముల ఎరువుకొన్ని కొన్ని పంటలకు కొన్నికొన్ని భాగములలో పనికివచ్చును అట్టివానితో ఇతరప్రాంతములయందలి పైరులనుగూడ స్వాధీనము చేసికొని యీప్రాంతములలోవేసిపంచి విజయము గాంచగల్గుచున్నాము. ఇవన్నియు మేము ప్రత్యేకకృషితో పండించినవి. ఇవి బన్సీ, కొన్పూరు, పూసా, షర్బతీ గోధుమలు: ఇవి అకోలా, స్పానిష్, రాంచి, హెబ్బాల్, వేరుసెనగలు, కొన్పూరు, అకోలా, జాంనగళ్ జైంటు సజ్జలు హిమాయత్ సాగరు ౭౬-౩, మరియు ౪౦౪ నం౭ కుసుములు ఇవిఅన్నియు కందులలోనిరకములు. కోయంబత్తూరు, నాగపూరు, వేపూ-పాశాళి కొన్పూరు, పూసా I B వీనిని మేము ప్రయత్నించి సాగు చేయుచున్నాము. లేనియెడల ఇట్టిప్రయత్నములే లేనిచో, రైతుల ఒక్కొకరకపుధాన్యముతో తృప్తిపొంది, భూములకు మార్పులేవియు లేకుండుటచేత అపంటలలో తగ్గింపులు వచ్చినను రావచ్చును.

నీటిమోట

(అని మాటాడుకొనుచు దానికి సుమారు ౧౦౦ గజముల దూరమునవున్న నీటిరాట్నము యొద్దకుపోయితిమి. దానిని చూపి)

ఇదినీటిరాట్నము, దీనిఖరీదు రూ ౩౦౦ నుండి ౪౦౦ వఱకుండును దీని మొత్తముతీయు ఒక్కసారిగా ఇయ్యవనిలేదు, కొన్ని మొత్తములమీద నియ్యవచ్చును. దీనికి, చూచుచున్నారుగదా! ఒక యెద్దులజత ఉన్నది. కాని, మూడుజతల పనిచేయును. అందుచే రైతులకు తక్కువకర్చుతో ఎక్కువ లాభకరము గనుక ఇదిఏపంటలకు ఉపయోగమగునో, దానినుండి సామాన్యపు మోటలవల్లకంటె ౩-౪ రెట్లు లాభము వచ్చునన్న అతిశయోక్తి కాదు.

ఇట్లే ఇంకను ప్రదర్శన యోగ్యములగువస్తుసముదాయము చాలయున్నది. కాని తేదీలుపెట్టినదికాదు. ఇట్టి ప్రదర్శనములవల్ల రైతుజనాభివృద్ధి కల్గును. దానినే మేము ఆశించుచున్నాము." అని సెలవిచ్చిరి.

వారిని సానుభూతి పురస్సరముగా అభినందించి సెలవుగైకొని మహాసభ మంటపమువద్దకు పోయితిమి.

ఈ ఆంధ్ర మహాసభా సందర్భమున, మొదటినుండియు సభలకు ప్రోత్సాహము కల్పించుచు, అనుసమయములయందు వ్యవసాయాది శాఖా విషయముల ప్రదర్శనములద్వారా రైతాంగమునకు వ్యవసాయ శాఖాధికారులు మేలుగూర్చుచున్నట్లే, వ్యవసాయశాఖాధ్యక్షులును దయచేసి, సభావిషయములను మూడు దినములును అతిశ్రద్ధతో గమనించి, తుదకు సభ్యుల కరతాళధ్వనులనడుమ, ఆహ్వాన సంఘాధ్యక్షులచే పుష్పమాలాలంకృతులయి అందరను ఆనంద పరవశుల గావించిరి.

---

## చేర్యాలపంబలివారి అష్టకష్టములు

రా రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి:—

అయ్యా!

దిగువసంతకము చేయబడిన మేము నల్లగొండజిల్లా జనగాము తాలూకయందలి చేర్యాల గ్రామపు పంబలివారలము మాకష్టములను తమ పత్రికముఖమున వెల్లడించి మమ్ము రక్షింపగలరని నమ్ముచున్నాము.

గత సంవత్సరము ఆషాఢమాసములో పశువులకును మనుష్యులకును బీమారీలువచ్చి మా గ్రామప్రజలలో కొంత అల్లరికలిగినందున, యీప్రజలలో కొందరుమంది మూర్ఖులు మమ్ము [illegible]టకు ఒక దుర్మార్గప్రయత్నము తయ్యారుచేయుచుండగా ఇచ్చటి గ్రామాధికారులవద్ద చెప్పుకొన్నను మాకేమియు దిక్కులేకపోయెను. తుదకు ఒక అపకారబాంధవులు వేసవికాలమున మలమల మాడుచుండు [illegible] చల్లని మేఘము అడ్డుపడినచందమున సహాశయుడు మమ్మాదరించినాడు. చి[illegible] ఎటువంటిలంగాక మమ్ము అనేకబాధలు పెట్టి యొట్లనో యొకవిధముగా మమ్ము హింసించవలయునని ప్రయత్నించిరిగాని వారిప్రయత్నము నిష్ప్రయోజనము లాయెను. తుదకు గ్రామాధికారుల [illegible] ప్రకారము మాచే హిందువులు చేయు ప్రజలు చేయించి గ్రామవాసులందరు తృప్తిపడినారు.

గనుక దేశాభిమానులందరికి మేము మనవి చేయుటయేమన, యికముందు మేము గాని మావలె దేవీపూజలు చేయువారుగాని దేశమునను ప్రజలను సుఖముగాయుండుటకు ప్రార్థించెదువారమేగాని తదితరములు మాదు మీయందు అనుమానించవలదు.

మన దయాళువులగు మ. ఘ. వహించిన ప్రభువరేణ్యులు మనుష్యుల కొరకు డాక్టర్లను—పశువుల బీమారీలకు జంతు చికిత్సములను పైరులు బాగుపడుసలహాలు యిచ్చుటకు వ్యవసాయ శాఖవారిని నిర్మించినారు. అనేక ఆయారోగములకు ఆయాప్రభుత్వశాఖల సహాయము పొందవచ్చును. ముఖ్యముగా ప్రార్థించడము, హిందూదేశమందలి హిందూ మతకట్టు ప్రకారము నాలోని వైష్ణవ మతాచార్యులు విష్ణువునుపూజించినట్లు శైవమతస్థులు శివుని పూజించినట్లు—మేము ఆదిశక్తిపూజారులమేగాని లేనినిందలు మాపైమోపుట న్యాయవిరుద్ధముగాయుండును. మీకు చేదోడు వాదోడుగా యుండి సేవకులుగా పనిచేయు మమ్ము అన్యాయకృతముల పాలుజేయక ఆదరించగలరని ప్రార్థించువారలము.

[క్రింద ఒకరిసంతకమున్ను ౯మంది చేతివ్రేలి ముద్రలునుగలవు.]

---

### విషవాయువు

ఇటాలియులు విషవాయువును వాడుచున్నారు, కాని అందువల్ల యుద్ధములో పాల్గొనజాలని స్త్రీలు-పిల్లలుమాత్రమే ఎక్కువగా చచ్చుచున్నారని రూటరువార్త తెల్పుచున్నది.

Printed, and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad: Editor K. Balakrishna Reddy.